ఆశ అత్యాశగా మారి దురాశగా రూపాంతరం చెందితే పరిస్థితులు ఎంతో దారుణంగా ఉంటాయి. అడ్డదారులకు అదుపుఆజ్ఞ ఉండదు. భిక్షాటన కూడా అలా రూపాంతరం చెందుతుందేమోననిపిస్తున్నది. యజమానులు లేని సమయంలో వారి పిల్లలను తీసుకువెళ్లి వారిని చూపి భిక్షాటన చేస్తున్న సంఘటనలు పలువురిని కలచివేస్తున్నాయి. అసలు ఈ సమాజం ఎటువైపు పయనిస్తున్నది. చివరకు ఎటు దారితీస్తుందో తదితర అంశాలు ఆందోళన కలిగిస్తున్నాయి. భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగులు కావడంతో వారి సంవత్సరం వయస్సు ఉన్న బాలుడిని పనిమనిషికి అప్పగించి కార్యాలయాలకు వెళ్లితే ఆ పనిమనిషి ఆ బాబును తీసుకువెళ్లి రైల్వేస్టేషన్ ముందు పడుకోబెట్టి భిక్షాటన చేసిన సంఘటన కలకలం రేపింది. ఆ పనిమనిషిని గుర్తించిన ఆ పసికందు తండ్రి స్నేహితుడు ఫోన్ చేయడంతో మొత్తం ఆ సంఘటన ఆమధ్య వెలుగులోకి వచ్చింది. దేశంలో ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతూనే ఉన్నాయి. ఏదో పోలీసులు నామమాత్రంగా చర్యలు తీసుకున్నా అవి ఆగడం లేదు. అన్నెంపున్నెం ఎరుగని పసిబాలలతో భిక్షాటన చేయించడం తెలుగు రాష్ట్రాల్లోనేకాదు దేశవ్యాప్తంగా ముఖ్యంగా పుణ్యక్షేత్రాల్లో విపరీతంగా పెరిగిపోతున్నది. భిక్షాటనను నియంత్రించేదుకు చట్టాలు చేస్తున్నారు. కానీ వాటి అమలు విషయంలో ఏమాత్రం పట్టించుకోవడం లేదు. భిక్షాటనను మించి లాభసాటిగా ఉండే వృత్తి,వ్యాపారం మరొకటి లేదనే చెప్పొచ్చు. ఇందులో పెట్టుబడి ఉండదు. నష్టాలు వచ్చే అవకాశం లేదు. సర్వకాలసర్వావస్థలయందు వృత్తి ఆగే పరిస్థితి రాదు. అందుకే ఈ వృత్తిలోకి దిగినవారు ఎవరైనా దాన్ని వదిలి రావడానికి ఏమాత్రం అంగీకరించరు. కాకపోతే ఆరంభించేటప్పుడు కొంత ఇబ్బందిగా ఉంటుంది. ముఖ్యంగా ఆత్మాభిమానం, ఆత్మగౌరవం వంటి పదాలకు చోటు ఇవ్వకుండా అవి త్యాగం చేయగలిగితే పట్టించుకోకపోతే ఇంతకుమించిన లాభసాటి వృత్తి మరొకటి లేదని చెప్పొచ్చు. అందుకే ఈ వృత్తిని ఆశ్రయించేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. విధి వంచనకు గురై అంగవికలురై మరే పనిచేయలేక పొట్టగడవక, నా అనేవారు లేక, మరో గత్యంతరం లేక భిక్షాటనవైపు మొగ్గుచూపుతున్న వారి పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. సానుభూతి ప్రకటించవచ్చు. వారికి అంతోఇంతో సహాయం చేయవచ్చు. అలాంటి వారికి చేయూతనివ్వాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. సాటిమానవులుగా చేతనైనంత సహాయం చేయడం మన విధి, ధర్మం. కానీ దాన్నే ఆసరాగా తీసుకొని కాళ్లు, చేతులు అన్నీ సక్రమంగా ఉండి పనిచేసే శక్తి ఉన్నా భిక్షాటన చేపట్టడం ఎంతవరకు సమంజసం? చివరకు దీన్ని వ్యాపారంగా మార్చేశారు. చిన్న పిల్లలను సైతం ఈ ఊబిలోకి దించి వారితో వ్యాపారం చేయిస్తున్నారు. పరిస్థితి ఎంతవరకు వచ్చిందో ఊహించుకోవచ్చు. ప్రాంతాల వారీగా అడుక్కునే ప్రదేశాలను పంచుకుంటున్నారు. ఆయా ప్రదేశాలలో తాము తప్ప మరొకరు అడుక్కోకూడదని నిషేధం విధిస్తున్నారు. దీంట్లో భిక్షగాళ్ల గ్రూపుల మధ్య ఘర్షణలు కూడా జరుగుతున్నాయి. ఈ ఘర్షణల వల్ల అప్పుడప్పుడు ట్రాఫిక్కు కూడా అంతరాయం కలుగుతుంది. ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. కొన్నిచోట్ల వీరిని బలవంతంగా పారద్రోలినా మళ్లీ మరుసటి రోజు అక్కడికే చేరుకుంటున్నారు. వీరి వెనుక కొన్ని ముఠాలు పనిచేస్తున్నాయనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. తీవ్ర కరవుతో అన్నానికి జరుగు రాష్ట్రాల్లోని దుర్భిక్ష ప్రాంతాలకు ముఠాలు వెళ్లి అక్కడ నుంచి పదేళ్లలోపు పిల్లలను కాంట్రాక్టు పద్ధతిపై తీసుకువస్తున్నారు. వారికి చింపిరి బట్టలు తొడిగి ఉదయాన్నే వ్యాన్లో అడుక్కునే కూడళ్ల వద్దకు తీసుకువెళ్లి దింపుతున్నారు. తిరిగి వారిని సాయంత్రానికి వారి బసకు తీసుకువెళ్లడం ఈ ముఠాల నిత్యకృత్యంగా మారింది. ఇతర రాష్ట్రాల నుంచి తెలుగు రాష్ట్రాలకు పెద్దఎత్తున్నే యాచకులు చేరుకుంటున్నారు. జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రల నుంచి చేరుకుంటున్నవారిలో అధిక సంఖ్యలో ఉన్నారు. ఆయా రాష్ట్రాల్లో భిక్షాటన అంతగా లాభదాయకంగా లేదని ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ప్రజల ఔదార్యం, దానగుణం ఎన్నదగినవని యాచకులే మన పోలీసు అధికారులకు చెప్పిన సందర్భాలు ఉన్నాయి. దీనికితోడు కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో భిక్షాటన నిరోధక చట్టం అమలులో ఉంది. తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ చట్టం అమలులో లేదని కాదు. 1970 నుంచి పెరుగుతున్న యాచకులను నియంత్రించేందుకు అనేక అధ్యయనాలు, తర్జనభర్జనల అనంతరం 1977లో భిక్షాటన చట్టాన్ని (ఏపి యాక్ట్ నెం.12ఆఫ్ 1977) రూపొందించారు. ఆ తర్వాత దాన్ని పట్టించుకోలేదు. గతంలో న్యాయస్థానాలు కూడా ఎన్నోసార్లు ప్రభుత్వాన్ని హెచ్చరించింది. పాలకులు కూడా ఎన్నో కమిటీలు వేశారు. అన్నీ కాగితాలకే పరిమితం అయిపోయాయి. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. చిన్న పిల్లలతో ఈ వ్యాపారం చేస్తున్నవారు మరింత లాభదాయకంగా ఉండేందుకు ఆ పిల్లలను బలవంతంగా అంగవికలురుగా మారుస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు నేరాలు పెరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి. అవసరం మేరకు చట్టాన్ని మరింత పటిష్టం చేసి అమలుకు శ్రీకారం చుట్టాలి. అలాగే మరో దారిలేక యాచకులైనవారి సంక్షేమం కూడా పాలకులు పట్టించుకోవాల్సిన అవసరం ఉంది.

లోకులు తొందరగా నిందిస్తారు, అంతే త్వరగా అభినందిస్తారు కూడా. అందువల్ల ఇతరులు నిన్ను గురించి అనుకునే మాటలకు అంత విలువ ఇవ్వవద్దు.



రామకృష్ణ పరమహంస

నిముషాన్ని సంపూర్ణత్వంతో నింపడమే సంతోషం. పశ్చాత్తాపానికి, ఆజ్ఞలకూ అతీతమైనదే అసలైన సంతోషం.



ఎమర్సన్

# ప్రజావాక్కు



### ప్రజాపాలనలో మార్పు

**ముఖ్యమంత్రి** రేవంత్‌రెడ్డి సచివాలయ కార్యక్రమంలో ప్రజాపాలన, అభయహస్తం,ఆరుగ్యారంటీల పోస్టర్ విడుదల చేసిన తదుపరి నిర్వహించిన విలేకరుల సమావేశం అత్యంత ఉల్లాసంగా, వివిధ విషయాల వివరాలతో ఉల్లాసంగా జరిగింది. విలేకరులందరిని పేరు పేరునా పిలిచి వారిప్రశ్నలకు హుందాగా,చిరునవ్వుతో, విసుగు, కోపం, అసహనం ప్రదర్శించకుండా జవాబులుఇవ్వడం పది సంవత్సరాల తరువాత చూస్తున్నాం. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఏవిధంగా విలేకరుల సమావేశాలు నిర్వహించారో అందరికి తెలిసిందే. తనకు నచ్చని ప్రశ్నలు వస్తే విలేకరులని అవమానించడం,దూషించడం, వెటకారంగా మాట్లాడటంవారికేసొంతం.ప్రస్తుత ముఖ్యమంత్రి గొప్ప మార్పును తీసుకువచ్చి విలేకరుల సమావేశం ఎలా నిర్వహించి వారి అభిమానాన్ని పొందాలో తెలియచేశారు.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండజిల్లా

### భారత్ న్యాయ యాత్ర

**ఇండియన్** నేషనల్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మరోమారు భారతదేశ యాత్రకు సిద్ధమయ్యారు.ఇదివరకు భారత్ జోడోయాత్ర పేరుతో దక్షిణాదినుంచి ఉత్తరాదికి దాదాపు 4500 కిలో మీటర్లు పాదయాత్ర జరిపారు. దాదాపు ఐదు నెలల పాటు జరిగిన పాదయాత్రలో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలతో మమేకమయ్యారు. ఆ యాత్ర దేశ ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని రేకెత్తించింది. ఇప్పుడు భారత న్యాయ యాత్ర పేరుతో ఉత్తరాది నుంచి పశ్చిమం వరకు మణిపూర్ నుంచి ముంబై వరకు దాకా 6,200 కిలోమీటర్లు యాత్రకు సిద్ధమయ్యారు. మొత్తం 14రాష్ట్రాల్లోని 85జిల్లాల్లో భారత న్యాయ యాత్ర సాగనుంది. ఈ యాత్ర కాంగ్రెస్ పార్టీకి ఎంతో ప్రయోజనం కానుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### రైల్వే బ్రిడ్జిని ఏర్పాటు చేయాలి

**వరంగల్ జిల్లా** నెక్కొండ మండల కేంద్రంలోని జిల్లాలో ఉన్న రెండవ అతిపెద్ద రైల్వే స్టేషన్‌లో 3వ లైన్ పనులు పూర్తి చేసుకుని సంబంధిత రైళ్లు కూడా నడుస్తున్నాయి. ప్రజలు, ప్రయాణికులు రాకపోకలు సాగించడానికి బ్రిడ్జిని ఏర్పాటు చేయాలి. ప్రజలు అటు, ఇటు వెళ్లడానికిగాను గతంలో ఉన్న దారిని పునఃప్రారంభించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### పాటు పడాలి

**మంచిఆహారం** కరవై యేడాదికి 17 లక్షల మంది భారతీయులు మరణిస్తున్నారని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. సంపదదంతా కొద్దిమంది చేతుల్లోనే పోగవుతుంటే ప్రజానీకంలో అత్యధికులు కనీస అవసరాలు తీరక అష్టకష్టాలు పడుతున్నారు. 2021లో భారతీయ బిలియనీర్ల ఆస్తుల్లో రెండింతలకు పైగా వృద్ధి నమోదయితే,అదేసంవత్సరం దేశవ్యాప్తంగా 84శాతం కుటుంబాల ఆదాయం తరిగిపోయిందని ఆక్స్‌ఫామ్ నివేదిక వెల్లడించింది. ఇలా ఆర్థిక అసమానతలను ప్రజ్వరిల్ల చేసుకుంటూపోతే చాలా ప్రమాదకర పరిస్థితులు ఎదురవుతాయి.పాలకులు ప్రజాజీవితాన్ని దుర్భరం చేయక ప్రజాసంక్షేమానికి పాటుపడాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### కొత్త సంవత్సరానికి స్వాగతం!

**రెండువేల** ఇరవైమూడు సంవత్సరానికి ఉల్లాసంగా వీడ్కోలు చెబుతూ, 2024సంవత్సరానికి ఉత్సాహంగా స్వాగతం పలుకుదాం.ఒక సంవత్సరం తరువాత మరొకసంవత్సరం జరిగిపోతూనే ఉంటుంది. పాతలోంచి కొత్తదనంలోకి దారితీస్తుంది. మానవ జీవితంలో ఒక్కొక్క సంవత్సరం కొత్త మార్పులు తెచ్చిపెడుతుంది. ఈమార్పుల ఫలితంగా మానవజాతి నాగరికతలో ఒక అడుగు ముందుకు వేయడం జరుగుతూ ఉంటుంది. ఎన్ని కొత్త సంవత్సరాలు వచ్చినా సగటు మనిషి స్థితి మాత్రం మారడం లేదు. కొత్త ఆశలు, కొత్త ఆశయాలు, కొత్త లక్ష్యాలతో నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టబోతున్న మిత్రులకు సకల శుభాలు, నిత్యసంతోషాలు కలగాలని, ఈ నూతన సంవత్సరంలో ప్రేమ, అభిమానం, అనురాగం, ఆప్యాయతలు అందరి జీవితాల్లో వెల్లి విరియాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### శుభ్రత లేని ఆర్టీసీ బస్సులు

**రాష్ట్రవ్యాప్తంగా** ప్రయాణికులను వివిధప్రాంతాలకు చేర్చే ఆర్టీసీ బస్సులు దుమ్ముధూళితో నిండి ఉంటున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో వివిధరూట్లలో తిరుగుతున్న బస్సులు శుభ్రత లేకుండా ఉంటున్నాయి. భూపాల్ పల్లి, పరకాల, హన్మకొండ,వరంగల్ డిపోలఎక్స్‌ప్రెస్ బస్సులలో దుమ్ము ధూళి ఉండటం వల్ల ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఉన్నత అధికారులు స్పందించి ప్రతీరోజూ బస్సు శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఆర్టీసీ చక్రాలు 'కొత్త బాట'లు వెతకాలి..

***మహిళలకు ఉచిత బస్సుసౌకర్యం కలుగచేస్తే దేశంఆర్థికంగా నష్టపోతుందన్న పెద్దలు కేంద్రప్రభుత్వం కేవలం కార్పొరేట్ సంస్థలకు 150 లక్షల కోట్లు బ్యాంకు రుణాలు రద్దుచేసినట్లు వారు తెలుసుకోకపోవడం విచిత్రం. అందరు దేశ పరిస్థితులను అర్థం చేసుకోవాలి. యూనియన్లను పునరుద్ధరించి వారికి రావాల్సిన బకాయిలను చెల్లించే మార్గంచూపి వారితో సంప్రదింపుల ద్వారా సహాయ సహకారాలు తీసుకుంటూ నిరుత్సాహంలో ఉన్న సిబ్బందిని ఉత్సాహపరుస్తూ ఆర్టీసీని సమర్థవంతంగా నడపాలి. ఆర్టీసీకి వస్తున్న ఆదాయం, ఖర్చులతో మిగులు లేక తగులు లెక్కలద్వారా తెలుస్తాయి. ఆర్టీసీకికావల్సిన అదనపు ఆదాయ వనరులు అన్వేషించడం, అమలుచేయడం, సాధించటంలోనే ఆర్టీసీ యాజమాన్యం సమర్థత తెలియచేయబడుతుంది.***

**వి.యస్.బోస్**

తెలంగాణలో ప్రభుత్వరంగంలో ఉన్న ఆర్టీసీ 1932లో నాటి నిజాం పాలనలో రోడ్, రైల్ ట్రాన్స్‌పోర్టుగా 27 బస్సులు, 166 మంది సిబ్బందితో ప్రారంభమైంది. తర్వాత ఉమ్మడి తెలుగురాష్ట్రాల్లో 1956లో ఎ.పి.ఎస్.ఆర్.టి.సిగా, ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014లో టిఎస్‌ఆర్‌టిసిగా రూపాంతరం చెందింది. నేడు 9,232 వివిధ రకాల బస్సులతో 36,593 మార్గాలలో తెలంగాణ మొత్తం రోజుకి సుమారు 60వేల మంది ప్రయాణికులను వారి గమ్యాలకు చేర్చుతూ ప్రజాసేవకు అంకితమై పనిచేస్తున్నది. తెలంగాణ ఏర్పడిన నాడు సుమారు 52వేల మంది సిబ్బంది ఉండగా నేడు 42వేల మందికి కుదించబడింది. సిబ్బంది వేతనాలు పెరగకపోవడం, పనిభారం పెరగడం, చట్టాలు అమలు కాకపోవడం,కార్మికులు దాచుకున్న సొసైటీ డబ్బు చెల్లించకపోవడం, సిబ్బంది జీతాలలో మినహాయించిన పి.ఎఫ్ డబ్బులు ఆ సంస్థలో జమచేయకపోవడం లాంటి అనేక సమస్యలు ఎదుర్కొంటూ ఉద్యోగభద్రత లేదనే భావనకు వచ్చారు.మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో ఆర్టీసీ కార్మికులలో కొత్త ఆశలు చిగురించాయి. వారి సమస్యలు కొత్త ప్రభుత్వం మానవతాదృక్పథంతో సామరస్యంగా పరిష్కరిస్తుందని, వేతన బకాయిలు చెల్లిస్తుందని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. దీనికితోడు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వాగ్ధానం చేసి అమలు చేయడంతో ఆర్టీసీపై కొత్త ఆర్థిక భారం పెరిగింది. ఎంత భారం పడుతుందో ప్రణాళికబద్ధంగా పరిశీలించి పరిష్కార మార్గానికి రావాలి.ఉచిత సౌకర్యం మూలంగా బస్సుల్లో ఆక్యుపెన్సీ పెరిగినట్లు చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో మహిళలు భర్తలు లేకుండా ప్రయాణం చేయడం అరుదు. అంటే మహిళలతోపాటు వారి కుటుంబంలోని పురుషులు కూడా ప్రయాణం చేస్తే పురుషుల ప్రయాణం ద్వారా ఆర్టీసీకి ఆదాయం పొందవచ్చు. హైదరాబాద్‌లో ఉన్న జనం వంద కిలోమీటర్లలోపు ప్రాంతాల్లో జరిగే పెళ్లిళ్లకు, పేరంటాలకు, పండుగలకు ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలపై వెళ్లడానికి అలవాటుపడ్డారు. అలాంటి వారు ఆడవారి ప్రయాణం ఉచితం కాబట్టి సొంత వాహనాలు వదిలి ఆర్టీసీని ఉపయోగించుకునే అవకాశాలు ఎక్కువ. అనేక సందర్భాల్లో ఆర్టీసీ బస్సులు ఖాళీగా తిరగటం గమనిస్తున్నారు. ఆసమయాల్లో మహిళలు ఖాళీగా ఉన్న బస్సులలోనే ప్రయాణం చేస్తారు. కావున ఆర్టీసీకి ఎలాంటి నష్టం ఏర్పడదు. దీనిపై రవాణా రంగంలో మేధావులైన వ్యక్తులతో సమగ్ర సర్వే చేయించాలి. ఆర్టీసీకి కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలు, మహిళలకు కల్పించిన ఉచిత బస్సు సౌకర్యంపై ఆర్టీసీకి పడుతున్న భారాన్ని భరించడానికి రాష్ట్ర ప్రభుత్వం కొత్త మార్గాలు అన్వేషించాలి. ఆర్టీసీ కొత్తగా ప్రవేశపెట్టిన కార్గో సర్వీసులలో ఆర్థికంగా లాభాలు గడిస్తున్నట్లు యాజమాన్యం గణాంకాల ద్వారా ప్రకటిస్తున్నది. ఆర్టీసీలో కార్గో ప్రవేశపెట్టాలని ఎంప్లాయీస్ యూనియన్ అనేక సంవత్సరాలుగా డిమాండ్ వచ్చింది. ఆ డిమాండ్ ఇప్పుడు అమలు కావడం, ఆర్టీసీకి కాసుల వర్షం కురిపించడం ఆనందదాయకం. ఈ కార్గో సర్వీసులను పొరుగు రాష్ట్రాలకు కూడా పొడిగించాలి. ఆర్టీసీ ఆదాయం మరింత పెరుగుతుంది. ఆర్టీసీ ప్రభుత్వరంగంలో ప్రజాసేవకు అంకితమై పనిచేస్తుండగా అనుమతి లేని ఇతర ప్రైవేట్ బస్సులు రాష్ట్రంలో నడపడం, అలాగే మన రాష్ట్రం నుండి ఇతర రాష్ట్రాలకు కూడా అక్రమంగా నడపడం మూలంగా ఆర్టీసీకి సంవత్సరానికి సుమారు 1500 కోట్లునష్టం వాటిల్లుతున్నది. ఈ అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకొని నిషేధించాలి. ఈ అక్రమ రవాణా దారులు టూరిస్టు పర్మిట్ తీసుకొని స్టేట్ క్యారేజీలుగా నడపడం అతి దారుణమైన శిక్షార్హమైనచర్య. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని ఆర్టీసీ ఆదాయం పెరిగేలా చూడాలి.




కేంద్ర ప్రభుత్వం ప్రజారవాణాలో ఉన్న రైల్వేలకు, ఆర్టీసీకి మధ్య వివక్ష చూపి ఆర్టీసీపై ఇంధన రేట్ల భారం మోపుతున్నది. రైల్వేలకు నాలుగు శాతం టాక్స్‌తో, ఆర్టీసీకి 17 శాతం టాక్స్‌తో ఇంధన సరఫరా చేయడం పూర్తి వివక్షదాయకం.రైల్వేకి సరఫరా చేసినట్లుగానే అదే టాక్స్‌తో ఆర్టీసీకి కూడా ఇంధన సరఫరా జరిగితే వేలకోట్ల రూపాయలు ఆర్టీసీకి భారం తగ్గుతుంది. ఈ మధ్య మోడీ బల్క్ ఇంధన కొనుగోలుపై టాక్స్‌లు పెంచడంతో ఆర్టీసీపై మరింత భారం పెరిగింది. ఈ వివక్షపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి వివక్షను తొలగించే చర్యలు చేపడితే ఆర్టీసీకి భారం తగ్గి లాభాలు పెరుగుతాయి. నూతక సాంకేతిక పరిజ్ఞానంతో వస్తున్న ఎలక్ట్రికల్ బస్సులను ఎక్కువగా ప్రవేశపెట్టి ఇంధన ఖర్చులను తగ్గించుకోవాలి. ఎలక్ట్రికల్ బస్సు వాడకంలో కేంద్రం ఇస్తున్న సబ్సిడీలను పూర్తిగా వినియోగించుకోవాలి. టి.ఎస్ ఆర్టీసికి హైదరాబాద్ సహా అనేక జిల్లా, మండల కేంద్రాల్లో విలువైన స్థలాలు ఉన్నాయి. ఈ స్థలాలను అక్రమంగా, అన్యాయంగా స్థానిక రాజకీయ నాయకులు, పలుకుబడి కలిగిన పెద్దలు ఆక్రమించుకొని అక్రమంగా కట్టడాలు కట్టి వ్యాపారాలు చేస్తున్నారు. ఈ రకంగా అనేక స్థలాలు అన్యాక్రాంతమవుతున్నాయి. ఈ మధ్య కామారెడ్డిలో మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డిపై వచ్చిన ఆరోపణలు, భాగోతాలు ఆర్టీసీకి జరుగుతున్న తీవ్రమైన నష్టాన్ని తెలియచేస్తున్నాయి. ఇలాంటి భాగోతాలు రాష్ట్రంలో అనేకం ఉన్నాయి.అక్రమాస్తులకోసం డిపోలను కూడామూసి వేయడం జరుగుతుంది. అలాంటి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి అక్రమార్కులను తొలగించి ఆ స్థలాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఆర్టీసీకి అందించి సక్రమమైన మార్గంలో ఉపయోగించాలి. ఆర్టీసీకి ఉన్న ఖాళీ స్థలాల్లో గ్రామాల నుంచి వస్తున్న ప్రజలకు ఉపయోగకరమైన విధంగా ఆర్టీసీ లాభం చేకూర్చే విధంగా ప్రణాళికలు రచించి అమలు చేయాలి.అక్రమదారులను కఠినంగా శిక్షించితే భవిష్యత్తులో ఆర్టీసీ ఆస్తులకు రక్షణ ఏర్పడుతుంది. రాజకీయ నాయకులు ఆర్టీసీ ఆస్తులను దోచుకుంటుంటే 'కంచే చేను మేసినట్లు' అన్న సామెత నిజంచేస్తున్నది. టి.ఎస్ ఆర్టీసీలో అనేకచోట్ల చూసే సిబ్బంది ఎక్కువ, చేసే సిబ్బంది తక్కువ అని కార్మికులు భావిస్తున్నారు.కావున ఆర్టీసీ యాజమాన్యంతో ప్రభుత్వం చర్చించి ఆర్టీసీకి అనవసరమైన జీతభత్యాల భారంపడకుండా నియంత్రించాల్సిన అవసరంఉంది. ఆర్టీసీకి ఉన్న బిల్డింగ్ ఏరియాలను సక్రమంగా ఆర్థిక వనరులుగా ఉపయోగించుకోవాలి. ఒకప్పుడు ఉమ్మడి రాష్ట్రానికి ఉన్న భవనాలు ఇప్పుడు కేవలం విడిపోయిన తెలంగాణ రాష్ట్రానికి ఎక్కువగా ఉంటాయి. అలాంటి వాటిని చూసి ఆర్థికపరమైన వనరులుగా మార్చుకోవాలి. కేంద్ర ప్రభుత్వం ప్రజారవాణాకు ఇచ్చే సహాయంలో భాగంగా ఓల్వో బస్సులను సరఫరా చేయడంతో టి.ఎస్.ఆర్టీసీ అవసరం ఉన్నా లేకున్నా వాటిని తీసుకోవడం తప్పడం లేదు. వాటి స్థానంలో కేంద్ర ప్రభుత్వం అదే మోతాదులో ఆర్థిక సహాయం రాష్ట్రాలకు అందిస్తే ఒక ఓల్వో బస్సు బదులు నాలుగు టాటా లేదా లీలాండ్ బస్సులను పొందవచ్చు. దీనిపై ప్రభుత్వం ఆలోచన చేసి కేంద్రంతో చర్చించి ఆర్టీసీకి లాభదాయకమైన నిర్ణయాలు చేయాలి. మహిళలకు ఉచిత ప్రయాణం అనేది మనదేశంలో అనేక రాష్ట్రాల్లో ఉన్నది. అలాగే అనేక దేశాల్లో కూడా మహిళలకు, వృద్ధులకు ఉచిత బస్సు సౌకర్యం ఉన్నదనేది అందరు అర్థం చేసుకోవాలి. మహిళలకు ఉచిత బస్సుసౌకర్యం కలుగచేస్తే దేశంఆర్థికంగా నష్టపోతుందన్న పెద్దలు కేంద్ర ప్రభుత్వం కేవలం కార్పొరేట్ సంస్థలకు 150 లక్షల కోట్లు బ్యాంకు రుణాలు రద్దు చేసినట్లు వారు తెలుసుకోకపోవడం విచిత్రం. అందరు దేశ పరిస్థితులను అర్థం చేసుకోవాలి. యూనియన్లను పునరుద్ధరించి వారికి రావాల్సిన బకాయిలను చెల్లించే మార్గం చూపి వారితో సంప్రదింపులద్వారా సహాయ సహకారాలు తీసుకుంటూ నిరుత్సాహంలో ఉన్న సిబ్బందిని ఉత్సాహపరుస్తూ ఆర్టీసీని సమర్థవంతంగా నడపాలి. ఆర్టీసీకి వస్తున్న ఆదాయం, ఖర్చులతో మిగులు లేక తగులు లెక్కల ద్వారా తెలుస్తాయి. ఆర్టీసీకి కావల్సిన అదనపు ఆదాయ వనరులు అన్వేషించడం, అమలు చేయడం, సాధించటంలోనే ఆర్టీసీ యాజమాన్యం సమర్థత తెలియచేయబడుతుంది. ●

(రచయిత: సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు)

# ఉపాధి లేని సంక్షేమం దేశానికి ప్రమాదకరం

**ఐ.పి.రావు**

గత యేడాది బ్రిటన్ ఆర్థిక వ్యవస్థను దాటి భారత్ 5వ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఆవిర్భవించింది. 2030 నాటికి ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా రూపొంది, ప్రపంచంలోనే అతిపెద్ద మూడోవ ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భావిస్తుంది అని నేటి పాలకులకు ప్రగల్భాలు పలుకుతున్న ప్రస్తుత తరుణంలో, గత కొన్నినెలలుగా జిఎస్టీ 1.5లక్షల కోట్ల రూపాయలు వసూలు అవుతున్నా, సెన్సెక్స్, నిఫ్టీ సూచి రోజు రోజుకూ పెరుగుతున్నా, ప్రపంచంలోనే అత్యధిక కుబేరులు ఉన్న దేశంగా భారత్ ఎదుగుతున్నా జి-20 సమావేశాలు అట్టహాసంగా నిర్వహించినా, భవిష్యత్తులో ఒలింపిక్స్ నిర్వహిస్తాం అని ప్రకటించినా, యావత్ భారతదేశ ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవిస్తున్నారా అంటే 'మేడిపండు చూడ మేలిమై ఉండు' అనే చందంగా ఉన్నది అంటే అతిశయోక్తి కాదేమో. ప్రపంచ దేశాలు, భారత్ సర్వసౌకర్యాలతో తులతూగుతుంది అని భావిస్తున్న తరుణంలో క్షేత్రస్థాయిలో పరిస్థితులు దీనికి భిన్నంగా ఉండుట గమనార్హం. నేటికీ సుమారు 28కోట్ల జనాభా అర్థాకలితో, 21కోట్ల మంది అనారోగ్యాలతో, కొన్ని కోట్ల మంది నిరుద్యోగంతో, పోషకాహార లోపంతో 18.7శాతం జనాభా అందునా 15-24 మధ్య వయస్సుగల వారిలో 58.1శాతం పోషకాహార లోపం ఉండుట దేనికి సంకేతం. కుల,మత,ప్రాంతీయ అసమానతలతో, లింగ వివక్షతతో కొన్ని కోట్ల మంది దుర్భర జీవితాలను కొనసాగిస్తున్నారు. మహిళలపై అణచివేతలు, వేధింపులు, అఘాయిత్యాలు, అక్రమ రవాణా,మత్తు బానిసలు, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పాలన సాగిస్తున్న పాలకుల మధ్య అంకెలు, ర్యాంకుల అభివృద్ధి చూసి భారత్ మురిసిపోవుట ముమ్మాటికీ ముప్పే. నేటికీ అందరికీ నాణ్యమైన విద్య, ఆరోగ్యం, మంచినీరు అందక అలమటిస్తున్న అభాగ్యులు ఎందరో పేదరికం పెనుశాపంలా దశాబ్దాలుగా వెంటాడుతూనే ఉంది. అయినప్పటికీ కుబేరుల సంఖ్య పెరుగుతూ, కొద్దిమంది చేతుల్లో దేశ సంపద కేంద్రీకృతమై ఉండుట జగమెరిగిన సత్యం. ఒకపక్క సంపద పెరుగుతున్నా, పంపిణీ అసమానతలువలన పేదరికం నానాటికీ పెరుగుతోంది అనే విషయం గుర్తెరగాలి. ప్రపంచ ఆరోగ్యసంస్థ నివేదిక ప్రకారం భారత్‌లో తిరిగి 'క్షయ' వ్యాధి విజృంభణకు ప్రధాన కారణం దారిద్ర్యం. పోషకాహర లోపం అని తెలిపారు. 2020-2022 మధ్యకాలంలో 38 లక్షల మంది ఉపాధి కోసం విదేశాలకు వెళ్లిపోయారు అంటే భారత్ దేశంలో ఉద్యోగ,ఉపాధి అవకాశాలు ఎంత దుర్భరంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.ప్రభుత్వాలకు వచ్చే ఆదాయం అంతా దాదాపు ఉచితపథకాలకు ఖర్చుచేస్తూ తిరిగి అధికారంలోకి రావడానికే కేంద్ర, రాష్ట్ర పాలకులు పరితపిస్తున్నారు తప్ప, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ప్రయత్నాలు చేయకపోవడం దురదృష్టకరం. ఇప్పటికే ప్రపంచ దేశాల్లో 3.7 కోట్ల భారతీయులు విదేశీయులు అయ్యారు. 1970-90 మధ్యకాలంలో మేధోవలసలు ఎక్కువగా జరిగితే నేడు దీనికి తోడు వ్యాపార వలసలుకూడా జోరందుకున్నాయి. కారణం ప్రభుత్వాలు పరిశ్రమల స్థాపనకు సమస్యల కారణంగా, రాజకీయ విధానాలు వలన పారిశ్రామికవేత్తలు మనదేశంలో పెట్టుబడి పెట్టి పరిశ్రమలు స్థాపించకుండా విదేశీ బాటపడుతున్నారు. కేవలం గతయేడాది 2022లో ఏడువేలమంది కోటీశ్వరులు విదేశీ పౌరసత్వం తీసుకున్నారు.2013-22 మధ్యకాలంలో 48,500 మంది కోటీశ్వరులు విదేశీ పౌరులుగా మారిపోవడం జరిగింది. దీంతో ఇక్కడ యువతకు ఉద్యోగావకాశాలు ఎండమావి వలే ఉన్నాయి. చదువుల్లో నాణ్యత లేకపోవడం, నైపుణ్యాలు లేమితో సతమతవుతున్న యువతలో ఎక్కువ మంది శారీరక శ్రమ పడే అసంఘటిత కార్మికులుగా విదేశీ బాటపడుతున్నారు. కేవలం ఎన్నికలు,అధికారం చుట్టూ తిరిగే పార్టీలు, పాలకులు ప్రభుత్వాలుఇకనైనా వాస్తవ అభివృద్ధికి, వలసల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి.ప్రతియేటా 25 లక్షలమంది వలసబాటపడుతున్నారు.పాలకులు భవిష్యత్తు పరిణామాలు ఇకనైనా అంచనా వేసి, సరిదిద్దుకోవాలి. అంకెల సూచీల అభి వృద్ధి చూసి ఉబలాట పడకుండా, వాస్తవ పరిస్థితిని అంచనా వేసి, సరైన ప్రణాళికతో ఉత్పత్తి రంగాల బలోపేతానికి కృషి చేయాలి. ఉపాధి కల్పన చేయాలి. ఉపాధి రహిత అభివృద్ధి కొంపముంచుతుంది అని గ్రహించాలి. ●

# జీవుల మనుగడే జీవవైవిధ్య లక్ష్యం!

**మోటె చిరంజీవి**

ప్రపంచంలోని 12 మహా జీవ వైవిధ్య ప్రాంతాలలో ఒకటిగా పేరుగాంచిన ఇండియాలో సుమారు 45వేల వృక్షజాతులు, 77 వేల జంతు జాతులుండేవి.అవి క్రమంగా 10 శాతానిపైగా అంతరించిపోయేదశకు చేరుకున్నాయి.అంతే కాదు గత మూడు దశాబ్దాలలో 50శాతానికి పైగా అరణ్యాలు, 70శాతానికి పైగా నీటివనరులు కనుమరుగైపోయాయి. అలాగే ఇటీవల జన్యుమార్పిడి కూడా జీవ వైవిధ్యాన్ని భారీగా దెబ్బతీస్తోందంటున్న పరిశోధకులు ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏటా 10వేల జాతుల జీవరాశులు అంతరించి పోయాయని భావిస్తున్నారు.మానవ ఆరోగ్యం, శ్రేయస్సు, ఆర్థిక శ్రేయస్సు, ఆహార భద్రత, మానవులందరికీ అన్ని మానవ సమాజాలకు కీలకమైన ఇతర ప్రాంతాలకు జీవవైవిధ్యం అవసరం. జీవులు, పర్యావరణ వ్యవస్థలు,పర్యావరణ ప్రక్రియలుమనకు ఆక్సిజన్,స్వచ్ఛమైన నీటిని సరఫరా చేస్తాయి. అవి కార్బన్‌ను సైకిల్ చేయడానికి, పోషకాలను సరిచేయడానికి సహాయపడతాయి.అవి మొక్కలు పెరిగేలా చేస్తాయి. తెగుళ్లు, వ్యాధులను అదుపులో ఉంచుతాయి.వరదలనుండి రక్షించడానికి, వాతావరణాన్ని నియంత్రించడంలో సహాయపడతాయి. మానవ చరిత్రలో మరే ఇతర కాలంలో లేనంత వేగంగా జీవవైవిధ్యం క్షీణిస్తోంది.ప్రజలు అన్ని జీవులలో కేవలం 0.01 శాతం మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారు, అయితే గత 100 సంవత్సరాలలో ఇప్పటికే 83 శాతం అడవి క్షీరదాలు, సగం మొక్కలను కోల్పోయారు. మనం ఆహారాన్ని ఎలా పండిస్తాం,శక్తి ఉత్పత్తిని ఎలా చేస్తాం, వ్యర్థాలను పారవేస్తాం,వనరులను ఎలా వినియోగిస్తాం అనేది ప్రకృతిసున్నితమైన సమతుల్యతను నాశనం చేస్తోంది. మనతో సహా అన్నిజాతులు వాటి మనుగడకోసం ఆధారపడి ఉంటాయి.అదనంగా,జాతులు స్వీకరించడానికి, జీవించడానికి వాతావణ మార్పు చాలా వేగంగా జరుగుతుందని శాస్త్రవేత్తలు అంగీకరిస్తున్నారు. నీటిని అందించడానికి, శుద్ధి చేయడానికి జీవవైవిధ్యం పర్యావరణ వ్యవస్థలకు మద్దతు ఇస్తుంది. ప్రతి రెండు నిమిషాలకు ఒక పిల్లవాడు నీటి ద్వారా సంక్రమించే వ్యాధితో మరణిస్తున్నాడు. కానీ నీటి నిరంతర రీసైక్లింగ్ ద్వారా, జీవవైవిధ్యం తాగునీటి సరఫరాను కొనసాగించడానికి అవసరమైన పర్యావరణ వ్యవస్థలు కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.ఆరోగ్యకరమైన పిల్లల పోషణకు జీవవైవిధ్యం అవసరం,ఆహారం ఉత్పత్తికి, విభిన్నమైన,సమతల్య ఆహారాలకు అవసరమైన మొక్కలు, జంతువులు,సూక్ష్మజీవుల జన్యువనరులను అందిస్తుంది. జీవ వైవి



ధ్యం నేల ఫలదీకరణం,పోషకాల రీసైక్లింగ్,తెగులు, వ్యాధి నియంత్రణ,కోత నియంత్రణ, పంట, చెట్ల పరాగసంపర్కం వంటి కీలకపర్యావరణ వ్యవస్థవిధులను అందిస్తుంది. మానవాళికి జీవవైవిధ్యం యొక్క ప్రత్యక్ష ప్రయోజనాలు అనేకం. వ్యవసాయ వ్యవస్థల ఉత్పాదకత అనేది ఒకప్పుడు అడవి మొక్క, జంతువుల జెర్మ్‌ప్లాజమ్‌లో వేలాది సంవత్సరాలుగా మన నిరంతర మార్పుల ఫలితంగాఉంది, ఇప్పటికీ వ్యవసాయం పర్యావరణ వ్యవస్థలోని విభిన్నజీవుల పరస్పర చర్యలపై ఆధారపడి ఉంటుంది.జన్యు ఇంజనీరింగ్, ముఖ్యంగా ఫార్మాస్యూటికల్, ఫుడ్‌ప్రాసెసింగ్ పరిశ్రమలలో, ప్రపంచ వ్యాప్తంగా మూలాల నుండి సహజ జన్యువైవిధ్యాన్ని ఉపయోగిస్తుంది.బయోమెడికల్ పరిశోధనకు ఇతర జాతులపై తులనాత్మక సమాచారం అవసరం. చాలా మంది ఆర్థికవేత్తలు జీవవైవిధ్యంపై దృష్టి సారించారు. భూమిపై జీవవైవిధ్యం విధిని ప్రభావితం చేసే అతి ముఖ్యమైన ఏకైక అంశం ఆవాస విధ్వంసం. ముఖ్యంగా ఉష్ణమండల అడవులలో అటవీ ప్రాంతం కత్తిరించబడి, భూమిని తీవ్ర వినియోగంలోకి మార్చినప్పుడు, ఆ ప్రాంతాల్లో నివసించే జంతుజాలాల జనాభా సంఖ్య తగ్గడం, వేరే ప్రాంతాలకు వెళ్లడం, సూర్యుడు గాలి, నీరు, నేల పరిస్థితులు, ఇతర వాటి అత్యంత మార్పు చెందిన ప్రభావాలకు లోబడి వాటిపై ఆధారపడిన జీవులు అంతరించిపోయే ప్రమాదం ఉంది. ఆ ప్రదేశంలో జీవన వైవిధ్యాన్ని తీవ్రంగా తగ్గిస్తాయి.ఇప్పటికే 14 లక్షల జీవజాతులు అంతరించాయని శాస్త్రవేత్తలు గుర్తించారు. జీవవైవిధ్య పరిరక్షణకు ముందు వ్యవసాయంలో సమూల మార్పులు తీసుకొని రావలసి ఉంది. ఇందులో భాగంగా కృత్రిమ ఎరువు, పురుగు మందులను నిలిపివేసి సంప్రదాయ సేద్యాన్ని చేపట్టాలి.ఇది చాలా నెమ్మదిగా, దీర్ఘకాలం అమలుచేయవలసిన ప్రక్రియ.2030నాటికి ఈ మార్పును సాధించిగలమా అనేదిపెద్ద ప్రశ్నగామారింది. 2002లో జీవ వైవిధ్యానికి సంబంధించిన చట్టం చేయబడింది. ఆ చట్టం ద్వారా జీవజాలం బతకడానికి కావలసిన వనరులను కాపాడుకోగలం. ఆకాశాన్నంటే హిమాలయాల నుంచి, మూడువైపులా ఆవరించిన అనంత సాగర జలరాశి దాకా,సహారా ఇసుక ఎడారి మొదలుకొని, అపార జీవరాశికి ఆలవాలమైన సుందర్బన్ వంటి అడవులదాకా అంతులేని జీవ వైవిధ్యానికి పుట్టినిల్లు మనదేశం.అలాంటి జీవవైవిధ్యం ఇప్పుడు మనిషి నిర్వాకం వల్ల అక్షరాలా అతలాకుతలమవుతోంది. అస్తిత్వం కోసం పెనుగులాడుతోంది. అతి త్వరలో పూర్తిగా అంతరించిపోయే పెను ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. జీవవైవిధ్యపరంగా ప్రస్తుత తిరోగమన ధోరణికి అడ్డుకట్టవేయాలంటే ప్రభుత్వాలు తక్షణం సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో రంగంలోకి దిగాలి. శాస్త్రీయ, సమాజ, విధాన పరంగా కలసికట్టుగా కృషిజరగాలి.పర్యావరణ,సహజ వనరుల పరిరక్షణకు నగదు ప్రోత్సాహకాల వంటివిఇవ్వాలి. ●

# లోక్‌సభ ఎన్నికలకు విపక్ష కూటమినుంచి ఒక్కరే అభ్యర్థి

## ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా యునైటెడ్ అపోజిషన్ ఫోరమ్ నిర్ణయం




**గువాహతి, డిసెంబరు 28:** రాష్ట్రంలోని 15 లోక్‌సభ స్థానాల్లోను ఏకాభిప్రాయ సాధనతో అభ్యర్థులను పోటీకి దించాలని విపక్ష కూటమి నిర్ణయించింది. గురువారం గువాహతిలో నిర్వ హించినప్రత్యేక సయమావేశంలో కాంగ్రెస్‌తోపాటు ఇతర విపక్షాలు హాజరయ్యాయి. యునైటెడ్ అపో జిషన్ ఫోరమ్ ఆధ్వర్యంలో నాయకులు వివిధ అంశాలపై చర్చించారు. ప్రత్యేకించి లోక్‌సభ ఎన్నికల్లో విపక్ష కూటమినుంచి ఒకే ఒక్క ఉమ్మడి అభ్యర్థిని మాత్రమే పోటీకి దించాలని నిర్ణయిం చారు. రాష్ట్రంలో 14 స్థానాల్లో ఈ వ్యవస్థను అమలుచేయాలనినిర్ణయించారు. రాష్ట్రంలో ప్రస్తు తం బిజెపికి తొమ్మిది స్థానాలుంటే కాంగ్రెస్‌కు మూడు, ఎఐయుడిఎఫ్, స్వతంత్రులకు ఒక్కొక్క స్థానం చొప్పున ఉన్నాయి. అలాగే సమావేశంలో కనీస ఉమ్మడికార్యాచరణ తక్షణావశ్యకమని నిర్ణ యించారు. తృణమూల్ చీఫ్ రిపున్‌బోరా మాట్లా డుతూ ప్రస్తుత రాష్ట్రప్రభుత్వ పనితీరుపై అభి యోగపత్రం రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ పత్రాన్ని రాజ్యసభ ఎంపి అజిత్‌కుమార్ భూ యాన్, రకీబుల్ హుస్సేన్‌లు ఆధ్వర్యంలో రూపొందిస్తారని ఆయన చెప్పారు. అలాగే రాహుల్ గాంధీ నిర్వహించనున్న భారత్‌జోడో యాత్ర అస్సాం పర్యటన పరంగా కూడా ఏర్పాట్లు ముమ్మరంచేయాలని నిర్ణయించారు. గత మార్చిలో రాహుల్ గాంధీపై అనర్హత వేటు పడినతర్వాత కూటమి బలం మరింతపెరిగింది. మరో మూడు కొత్తపార్టీలు వచ్చిచేరాయి. ఫార్వార్డ్ బ్లాక్, ఉద్ధవ్‌థాకరే శివసేన, ఆల్‌పార్టీ హిల్ లీడర్స్ కాన్ఫరెన్స్ వంటివి ప్రస్తుత 12 పార్టీల కూటమిలో చేరేందుకు నిర్ణయించాయి. కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, రైజోర్‌దళ్, అసాం జాతీయ పరి షద్, జాతీయదళ్(అసోమ్') ఎన్సీపి, ఆప్, టిఎం సి, జెడియు, ఆర్జేడి, సిపిఐఎంఎల్ పార్టీలు ఇక్కడ విపక్ష కూటమిగా ఉన్నాయి. కూటమిపరంగా ఆరోసారి సమావేశం అయినా మొత్తం లోక్‌సభ ఎన్నికలపైనే ఫోకస్ పెట్టామని బోరా వెల్లడిం చారు. కనీస ఉమ్మడి కార్యాచరణ, ఛార్జిషీట్ వంటివాటిపైనే కీలకంగా చర్చించామని అన్నారు. నవంబరు చివరి వారంలో ఈ కూటమి మరోసారి దిబ్రూఘర్‌లో భేటీ అవుతుందని అస్సాం పిసిసి అధ్యక్షుడు భూపేన్‌కుమార్ తెలి పారు. భూపేన్ కూటమికి అధ్యక్షుడుగా కూడా ఉన్నారు. ప్రజా వ్యతిరేక బిజెపి కూటమిని గద్దెదించాలన్న ఏకైక లక్ష్యంతో పనిచేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇందుకు సంబంధించి ఒకే ఒక్క అభ్యర్థిని విపక్ష కూటమినుంచి పోటీకి దించు తున్నట్లు తెలిపారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బిజెపి వ్యతి రేకఓటు చీలకూడదన్న లక్ష్యంతోనే పనిచేస్తున్నట్లు తెలిపారు. సమావేశం తర్వాత రైజోర్‌దళ్ తాము వచ్చే లోక్‌సభ ఎన్నికలు ఒక్కసీటు కూడా తమకు కావాలని డిమాండ్ చేయబోమని, అలయన్స్ నిర్ణ యాలతోనే ఉంటామని ప్రకటించింది. రైజోర్‌దళ్ అధ్యక్షుడు ఎమ్మెల్యే అఖిల్‌గగోయ్ మాట్లాడుతూ 2024 ఎన్నికలు అత్యంత కీలకమైనవని దేశ చరిత్రలోనే అత్యంతప్రతిష్టాత్మక ఎన్నికలన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగ మనుగడలను పరిర క్షించే ఎన్నికలుగా ఆయన చెప్పారు. 2024లో మళ్లీ ఎన్నికలకుగాని వస్తే మతవిద్వేషాలు పెరుగుతాయని, మతఛాందసవాదప్రభుత్వం ఏర్పాటవుతుందని గగోయ్ అన్నారు. 2016 నుంచి అధికారంలో ఉన్న బిజెపి మిత్రపక్షాలకు రానున్న ఎన్నికలు సవాల్ వంటివని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎఐఎడిఎఫ్ ఇతర కీలక పార్టీలన్నింటినీ కలిపి ప్రస్తుత గ్రూప్‌గా తయారు చేసింది. రైజోర్‌దళ్, అసాం జాతీయ పరిషద్‌లు ఇప్పటికీ రాలేదు అయితే 2021 అసెంబ్లీ ఎన్నికల్లో పటిష్టంగా ఉమ్మడిగా పోటీచేసినా మొత్తం 50 సీట్లకే పరిమితం అయింది. 126 స్థానాల్లో గట్టిపోటీ ఇవ్వలేకపోయింది. మొత్తం 15 విపక్ష పార్టీలు కాంగ్రెస్ 27, సిపిఎం ఒకటి, రైజోర్‌దళ్ ఒకటి సభ్యులు మాత్రమే అసెంబ్లీలో ఉన్నారు. అయితే ఈసారి బిజెపికూటమికి గట్టి పోటీ ఇస్తామని తమ ఓటుబ్యాంకు విపరీతంగా మారిందని అన్నారు.



# మనీలాండరింగ్ కేసు.. ఛార్జిషీట్‌లో ప్రియాంక గాంధీ పేరు

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** నగదు అక్రమ చలామణీ అభియోగాలతో దళారి సంజయ్ భం డారీపై నమోదు చేసిన ఓ కేసులో ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఇడి) కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకాగాంధీ పేరును తొలిసారి ప్రస్తావిం చింది. అయితే ప్రియాంకను నిందితురాలిగా మాత్రం పేర్కొనలేదు. ఇదే ఛార్జిషీట్‌లో ఆమె భర్త రాబర్ట్ వాద్రా పేరు కూడా ప్రస్తావించింది. భండారీ తన అక్రమ ఆర్జనతో లండన్‌లో దక్కిం చుకున్న '12 బ్రియాన్‌స్టోన్ స్క్వేర్' అనే ఇంటికి వాద్రా మరమ్మతులు చేయించారని, అందులో నివాసం కూడా ఉన్నారని ఇడి ఆరోపించింది. బ్రిటన్‌కు చెందిన సుమిత్ చడ్డా అనే వ్యక్తి వాద్రా కు ఈ వ్యవహారంలో సహకరించారని పేర్కొంది. ఈ మేరకు సుమిత్‌తో పాటు వాద్రాకు అత్యంత సన్నిహితుల్లో ఒకరైన చెరువథుర్ చకుట్టి థంపిపై తాజా అభియోగపత్రం దాఖలు చేశామని ఓ ప్రకటనలో వెల్లడించింది. అలాగే ఢిల్లీకి చెందిన ఒక రియల్ ఎస్టేట్ ఏజెంట్ ద్వారా రాబర్ట్ వాద్రా, ప్రియాంక గాంధీ హర్యానాలో భూమిని దక్కించుకున్నారని ఆ ఛార్జిషీట్‌లో దర్యాప్తు సంస్థ పేర్కొంది. 2006 లో ఫరిదాబాద్‌లో ఆ వ్యవసాయ భూమిని కొనుగోలు చేయడం, 2010లో ఆ భూమిని అదే ఏజెంట్‌కు విక్రయించడంలో ప్రియాంక ప్రమే యం ఉందని ఇడి తన అభియోగాల్లో పేర్కొంది.

# ఖతార్‌లో 8 మంది భారతీయులకు ఊరట

# మరణశిక్షను జైలు శిక్షగా మార్పు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 28:** గూఢచర్యం ఆరోపణలకు సంబంధించిన కేసులో భారత్‌కు చెందిన ఎనిమిది మంది నౌకాదళ మాజీ అధికా రులకు ఖతార్‌లో మరణశిక్ష పడిన విషయం తెలిసిందే. ఈ కేసులోఖతర్‌కోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. మరణశిక్షను రద్దు చేస్తూ వారికి ఊరట కల్పించింది. వారికి శిక్షను తగ్గించి జైలు శిక్ష విధిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు ఖతార్ కోర్టు తీర్పును భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది. అయితే వారికి ఎన్నేళ్ల శిక్ష విధించారన్నదానిపై ఇంకా స్పష్టత రాలేదు. తీర్పుకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియ రాలేదని, దీనిపై ఖతార్ అధికా రు లతో చర్చిస్తు న్నామని భారత విదే శాంగ శాఖ తెలి పింది. ఈ కేసులో తదుపరి చర్యలు చేపట్టేందుకు న్యాయ బృం దంతో సంప్ర దింపులు జరుపుతు న్నట్లు తెలిపింది. ఈ మేరకు ఖతార్ కోర్టు తీర్పును భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది. అయితే వారికి ఎన్నేళ్ల శిక్ష విధించారన్నదానిపై ఇంకా స్పష్టత రాలేదు. తీర్పుకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదని, దీనిపై ఖతర్ అధికారులతో చర్చిస్తున్నామని భారత విదేశాంగ శాఖ తెలిపింది. ఈ కేసులో తదుపరి చర్యలు చేపట్టేందుకు న్యాయ బృందంతోనూ సంప్రదింపులు జరుపుతు న్నట్లు పేర్కొంది. భారత్‌కు చెందిన ఎనిమిది మంది నౌకాదళ మాజీ అధికారులు అల్ దహ్రా సంస్థలో పనిచేస్తున్నారు. ఖతార్ సాయుధ దళాలకు శిక్షణ, ఇతర సేవలు అందించే ఈ సం స్థను ఒమన్‌కు చెందిన ఓ మాజీ వైమానిక దళ అధికారి నిర్వహిస్తున్నారు. అయితే భారత్‌కు చెందిన ఈ ఎనిమిది మందిని ఖతర్ అధికారులు 2022 ఆగస్టులో నిర్బంధంలోకి తీసుకున్నారు. సబ్‌మెరైన్ కార్యక్రమాల్లో గూఢచర్యానికి పాల్పడ్డారనే ఆరోపణలతో వీరిని నిర్బంధించారు. అనంతరం ఈ కేసులో విచారణ జరిపిన అక్కడి న్యాయస్థానం ఆ ఎనిమిది మందికి మరణశిక్ష విధిస్తూ ఈ యేడాది అక్టోబర్‌లో తీర్పు వెలువరించింది. ఈ తీర్పుపై భారత విదేశాంగ శాఖ దోహాలో అప్పీలు దాఖలు చేసింది. ఈ అప్పీ ల్‌ను పరిగణనలోకి తీసుకుని వారి మరణశిక్షను రద్దుచేసి జైలుశిక్ష విధించింది. మరణశిక్ష పడిన వారిలో కెప్టెన్లు సౌరభ్ వశిష్ట్, నవతేజ్ గిల్, కమాండర్లు బీరేంద్రకుమార్ వర్మ, పూర్ణేందు తివారీ, సుగుణాకర్ పాకాల, సంజీవ్‌గుప్తా, అమిత్‌నాగ్‌పాల్, సెయిలర్ రాగేశ్ ఉన్నారు. వీరిలో సుగుణాకర్ పాకాల విశాఖ వాసి.



# భారత జర్నలిస్టుల ఫోన్లలో పెగాసస్..

## ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ వెల్లడి

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** పెగాసస్ వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. అక్టోబర్‌లో ఆపిల్ నుంచి హ్యాక్ అలర్ట్‌లు వచ్చిన తర్వాత ఇద్దరు భారతీయ జర్నలిస్టుల ఫోన్లలో తాము పెగసస్ సాఫ్ట్‌వేర్‌ను గుర్తించినట్లు ఎన్‌జిఒ అమ్నెస్టీ ఇంటర్నేషనల్ గురువారం ప్రకటించింది. 'ది వైర్' పత్రిక ఎడిటర్ సిద్ధార్థ వరదరాజ్ సహా మరో జర్నలిస్టు ఫోన్లను తమ సెక్యూరిటీ ల్యాబ్ పరీక్షించి వాటిల్లో పెగసస్‌ను ఉన్నట్లు తేల్చిందని వెల్లడించింది. ప్రభుత్వ మద్దతుతో జరిగే హ్యాకింగ్‌కు వీరి ఫోన్లు లక్ష్యంగా మారినట్లు ఆపిల్ నుంచి అక్టోబర్‌లో సందేశాలు వచ్చాయి. దీంతో వీరు తమ ఫోన్లను అమ్నెస్టీ ల్యాబ్‌కు పంపించారు. దీనిపై అమ్నెస్టీ సెక్యూరిటీ ల్యాబ్ అధిపతి డాన్చా ఓ సియార్బైల్ మాట్లా డుతూ 'జర్నలిస్టులు వారి విధులు నిర్వర్తిస్తున్నందుకు చట్టవిరుద్ధంగా వారి వ్యక్తిగత గోప్యత, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛపై దాడి చేస్తున్నారు. తమ ప్రజల మానవ హక్కు లను కాపాడడంతోపాటు చట్టవిరుద్ధ నిఘా నుంచి రక్షిం చాల్సిన బాధ్యత ప్రతి దేశంపై ఉంది' అని పేర్కొన్నారు. అక్టోబర్‌లో ఆపిల్ సంస్థ నుంచి పలువురు ప్రతిపక్ష నేతలు, జర్నలిస్టులకు హ్యాకింగ్ అలర్ట్‌లు వచ్చాయి. ఆ తర్వాత ఆపిల్ దీనిపై వివరణ ఇస్తూ 150 దేశాలకు ఇటువంటి సందేశాలు వెళ్లాయని చెప్పింది. కానీ అమెరికాకు చెందిన వాషింగ్టన్ పోస్టు పత్రిక మాత్రం ప్రభుత్వమే ఆపిల్‌పై ఒత్తిడి తెచ్చి ఇటువంటి ప్రకటన చేయించిందని కథనం ప్రచురించింది. ఇజ్రాయెల్‌కు చెందిన ఎన్‌ఎస్‌ఒ గ్రూప్ పెగాసస్ సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేసింది. ఈ టెక్నాలజీని ఆ సంస్థ ప్రభుత్వాలకు మాత్రమే విక్రయిస్తుంది. భారత ఇంటెలిజెన్స్ బ్యూరో 2017లో ఎన్‌ఎస్‌ఒ నుంచి కొన్ని పరికరాలను కొనుగోలు చేసింది. కేంద్రం మాత్రం పెగాసస్ కొనుగోళ్లను తిరస్కరించలేదు. ఇజ్రాయెల్‌కు చెందిన ఎన్ ఎస్‌ఒ గ్రూప్ రూపొందించిన ఈ స్పైవేర్‌ను కొన్ని దేశాలు వినియోగించుకుని, రాజకీయ ప్రముఖులు, జర్న లిస్టులు, మానవ హక్కుల కార్యకర్తలపై నిఘా పెట్టినట్లు 2021 జులైలో అంతర్జాతీయ మీడియాలో కథనాలు రావడం తీవ్ర దుమారానికి దారితీసింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా పలువురు రాజకీయ నాయకులు, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, ఇలా దేశంలో దాదాపు 300 మంది ఫోన్లను పెగాసస్‌తో హ్యాక్ చేసినట్లు అప్పట్లో 'ది వైర్' కథనం వెల్లడించింది. ఇది తీవ్ర వివాదం రేప డంతో పాటు పార్లమెంట్‌ను కూడా కుదిపేసిన విషయం విదితమే.



# భాషా పరిరక్షణ పేరిట విధ్వంసాన్ని ఉపేక్షించం

## కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికెశివకుమార్

**బెంగళూరు, డిసెంబర్ 28:** కన్నడ పరిరక్షణ పేరిట ఎవరైనా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడాన్ని ఉపేక్షించబోమని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ హెచ్చరించారు. రాష్ట్ర భాషను కాపాడేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వాణిజ్య, వ్యాపార సంస్థల నామఫలకాలపై కనీసం 60 శాతం కన్నడ ఉండేలా చూడాలంటూ స్థానికంగా తీసిన ర్యాలీలు ఉద్రిక్తతలకు దారితీసిన విషయం తెలిసిందే. మరోవైపు కర్ణాటక రక్షణ వేదికె అధ్యక్షుడు టిఎ నారాయణగౌడ సహా 29 మంది కార్యకర్తలకు బెంగళూరులోని మెజిస్ట్రేట్ కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. కన్నడ కోసం పోరాడుతున్న వారికి మేం వ్యతిరేకం కాదు. వారిని గౌరవిస్తాం. అయితే విధ్వంసానికి పాల్పడితే ప్రభుత్వం కళ్లు మూసుకోదు. వారు నిరసన వ్యక్తం చేయవచ్చు. కానీ ఆస్తులకు నష్టం కలిగించడం ఆమోదయోగ్యం కాదు. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి పెట్టుబడిదారులు ఇక్కడికి వచ్చారు. ప్రజలు తమ జీవనోపాధి కోసం ఇక్కడ నివసిస్తున్నారు. ఈ పరిణామాలు వారిలో భయాందోలనలు కలిగించకూడదు. కన్నడ పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం. అధికా రిక కార్యకలాపాలు రాష్ట్ర భాషలోనే ఉండాలని ముఖ్యమంత్రి కూడా మమ్మల్ని ఆదేశించారు. 60 శాతం కన్నడ విషయంలో ప్రభుత్వ ఆదేశాలు స్పష్టంగా ఉన్నాయి. దీన్ని ఉల్లంఘించినవారికి నోటీసులుజారీచేయడం వంటి మార్గాలు ఉన్నాయి అని మీడియాతో డికె అన్నారు. ఇదిలా ఉండగా నామఫలకాల విషయంలో టిఎ నారాయణగౌడ యలహంక సమీపంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ క్రమంలోనే కొన్ని చోట్ల ఆంగ్లంలో ఉన్న నామఫలకాలను ఆందోళనకారులు రాళ్లు రువ్వి ధ్వంసం చేశారు. మరికొన్ని చోట్ల వాటిని బలవంతంగా తొలగించారు.

పరిస్థితి అదుపు తప్పుతుండటం తో పోలీసులు లాఠీఛార్జి చేసి ఆందోళనకారులను నియంత్రించారు. ఆయా ఘటనలో దాదాపు 500 మందిని అదుపులోకి తీసుకున్నారు. యలహంకలో అరెస్టయిన నారాయణగౌడ తదితరులను గురువారం తెల్లవారుఝామున 5 గంటలకు మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించారు.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

నెం.216 నుండి 219 వరకు/ఎ.టి.ఓ/2023-24 తేది: 19.12.2023

భీమవరం పరిధిలో మంజూరు కాబడిన 3 పనులకుగాను అంచనా విలువ: రూ.40.00 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు స్వీకరణకు తేదీ: 03.01.2024 నుండి 18.01.2024 మ.3 గం.ల వరకు. ఇతర వివరాలను www.tender.apeprocurement.gov.in నుండి పొందవచ్చును.

సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు,పి.ఆర్,పి.ఐ.యు డివిజన్, భీమవరం.

DIPR.No. 12192/CL/Advt/1/1/2022-23 తేదీ: 28.12.2023

# మధ్యప్రదేశ్ ప్రైవేట్ బస్సులో మంటలు: 13 మంది మృతి



**భోపాల్, డిసెంబరు 28:** మధ్యప్రదేశ్‌లో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. బస్సు ట్రక్కు ఢీ కొని, ఓ ప్రైవేట్ బస్సులో తీవ్ర మంటలు చెలరేగాయి. దాంతో 13 మంది అగ్నికి ఆహుతయ్యారు. బుధవారం అర్ధరాత్రి సమయంలో మధ్యప్రదేశ్‌లోని గుణ పట్టణంలో ఈ ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసులు ఇచ్చిన సమా చారం ప్రకారం, గుణ-ఆరోన్ రహదారిపై ఓ ప్రైవేట్ బస్సు ఎదురుగా వస్తున్న ట్రక్కును ఢీకొన్నది. దాంతో బస్సులో మంటలు చెలరేగాయి. ఈ మంటల్లో మొత్తం 13 మంది సజీవ దహనమయ్యారు. మరో 17 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అర్ధరాత్రి సమయంలో ఈ ఘోరం సంభవించినట్లు తెలుస్తోంది. బస్సు ట్రక్కును ఢీకొనడంతో ఈ దారుణం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఒక్కసారిగా చెలరేగిన మంటలతో బస్సులో నిద్రిస్తున్న 13 మంది ప్రయాణికులు నిద్రలోనే సజీవ దహనమయ్యారు. మరో 17 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. గాయ పడిన క్షతగాత్రులను పోలీసులు సమీప ఆసుపత్రికి తర లించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం జిల్లా ఆసుపత్రిలో 17 మంది చికితనస పొందుతున్నారని గుణ జిల్లా కలెక్టర్ తరుణ్ రాఠీ తెలిపారు. ఈ ప్రమాదంలో 13 మంది చనిపోయినట్లు ఆయన వివరించారు. ఈ ఘటనలో చని పోయిన వారి వివరాలు, వారిని గుర్తించే పనిలో అధికార యంత్రాంగం పూర్తిగా నిమగ్నమైందని కలెక్టర్ తెలిపారు. మంటల్లో మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోయా యని, వాటిని గుర్తుపట్టేందుకు డిఎన్ఎ పరీక్ష నిర్వహిం చనున్నట్లు ఆయన వివరించారు. ప్రమాద స్థలం నుంచి మృతదేహాలను మార్చురీకి తరలించినట్లు చెప్పారు. ఈ ఘోర ప్రమాదానికి గత కారణాలపై విచారణ జరుగు తోందని ఆయన అన్నారు. అయితే ఈ ప్రమాదం సంభవించిన సమయంలో బస్సులో మొత్తం 34 మంది ప్రయాణికులు ఉన్నట్లు ఓ పోలీసు అధికారి వివరించారు. ఈ ప్రమాదంలో నలుగురు ప్రయాణికులు సురక్షితంగా బయటపడగా, మరో 13 మంది ప్రాణాలు విడిచారు. 17 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడినట్లు ఆయన తెలిపారు. ఈ ఫైర్ యాక్సిడెంట్‌పై మధ్యప్రదేశ్ సిఎం మోహన్ యాదవ్ స్పందించారు. మృతుల కుటుంబాల వారికి ఒక్కొక్కరికి రూ.4 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు. అలాగే గాయపడిన వారికి రూ.50వేలు చొప్పున ఇచ్చి ఆదుకుంటామని తెలిపారు. ఈ ప్రమాదంపై ఇంకా విచారణ జరపాలని అధికారులను ఆదేశించారు.

# నా స్నేహితుడు మోడీకి విజయం దక్కాలి: లోక్‌సభ ఎన్నికల వేళ పుతిన్



**మాస్కో, డిసెంబరు 28:** ప్రధాని నరేంద్రమోడీ రష్యాలో పర్య టించాలని కోరుకుంటున్నట్లు ఆ దే అధ్యక్షుడు పుతిన్ అన్నారు. ఆయన్ను కలుసుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని చెప్పారు. వచ్చే యేడాది జరగ నున్న సార్వత్రిక ఎన్నికల్లో తన స్నేహితుడి (మోడీ) విజయాన్ని ఆకాంక్షించారు. భౌగోళిక రాజకీ య పరిస్థితుల సంగతి ఎలా ఉన్నా, మాస్కో-ఢిల్లీ మధ్య సంప్రదాయ స్నేహపూర్వక సంబంధాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. భారత విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్‌తో జరిగిన సమావేశంలో పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు.' వచ్చే యేడాది సార్వత్రిక ఎన్నికలు ఉన్నందున భారత్‌లో రాజకీయంగా బిజీ వాతావరణం ఉంటుంది. నేను నా స్నేహితుడి విజ యాన్ని ఆకాంక్షిస్తున్నాను. ఆయన రష్యాలో పర్యటిం చాలని కోరుకుంటున్నా. నా ఆహ్వానాన్ని ఆయనకు అం దించండి' అని జై శంకర్‌కు పుతిన్ వెల్లడించారు. ఆయన రష్యా వస్తే, వర్తమాన అంశాలు, రెండు దేశాల సంబం ధాల బలోపేతం గురించి మాట్లాడుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్ అంశం ప్రస్తావనకు వచ్చింది. ఉక్రెయిన్ పరిణామాలపై తాను మోడీతో మాట్లాడానని చెప్పారు. ఈ సమస్యకు శాంతి యుత పరిష్కారం దిశగా భారత ప్రధాని తన వంతు ప్రయత్నాలు చేస్తారని తనకు తెలుసన్నారు. పుతిన్, రష్యా విదేశాంగ మంత్రి సెరస్గీ లావ్రోవ్‌తో భేటీ అయిన దృశ్యాలను జై శంకర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఐదు రోజుల పర్యటనలో భాగంగా ఆయన రష్యా వెళ్లిన సంగతి విదితమే.

రషా-ఉక్రెయిన్ యుద్ధం మొదలై దాదాపు రెండు సంవత్సరాలు కావొస్తోంది. ఇది యుద్ధాల యుగం కాదని, రెండు దేశాల మధ్య ఉన్న విభేదాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని భారత్ కోరుకుంటోంది. ఇదే విషయాన్ని అంతర్జాతీయ వేదికలపై స్పష్టం చేస్తోంది. ఐక్యరాజ్యసమితిలో ఉక్రెయిన్ అనుకూల తీర్మానాల విషయంలో పశ్చిమ దేశాల ఒత్తిడి తట్టుకొని స్వతంత్ర వైఖరిని భారత్ ప్రదర్శించిన విషయం విదితమే.

CSB Bank
Trusted Heritage Smart Future

PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 8th January 2024 at 10.30 AM. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 26-12-2023 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | NIDADAVOLU | DAKE SUMITH | 4633917 | 1 | 50597.75 | 10.7 |
| 2 | NIDADAVOLU | PEETALA SURIBABU | 4650989 | 1 | 49692.36 | 19 |
| 3 | NIDADAVOLU | KHANDAVALLI VENKATESWARA RAO | 7389669 | 3 | 1015660.87 | 213.3 |
| 4 | NIDADAVOLU | DHANISETTI RAMBABU | 7484821 | 1 | 113170.57 | 24 |
| 5 | NIDADAVOLU | KARINKI SAI KISHORE | 7491186 | 1 | 104129.17 | 22.2 |
| 6 | NIDADAVOLU | GUDLA SRINIVASA | 7509557 | 1 | 37526.04 | 8 |
| 7 | NIDADAVOLU | CHINNAMSETTI VENKATA KRISHNA | 7580899 | 1 | 114648.21 | 25.4 |
| 8 | NIDADAVOLU | MAJJI LAKSHMI L | 7595272 | 1 | 472211.89 | 102.6 |
| 9 | NIDADAVOLU | ATMAKURI TATARAO | 7609872 | 1 | 79184.74 | 16.9 |
| 10 | NIDADAVOLU | KATRU RAJASEKHAR | 7634997 | 1 | 109467.9 | 24.2 |
| 11 | NIDADAVOLU | CHINTAPALLI NAGENDRA | 7649178 | 1 | 16984.94 | 3.7 |
| 12 | NIDADAVOLU | SUNKARA VENKATALAKSHMI | 7678972 | 1 | 418802.64 | 89.3 |
| 13 | NIDADAVOLU | AKULA SOMU NAIDU | 7717448 | 1 | 254219.14 | 53.6 |
| 14 | ELURU | CHADALAWADA THALITHA | 7341681 | 1 | 85310.91 | 18.3 |
| 15 | ELURU | GANTA VIJAYA BHASKAR | 7344047 | 1 | 175447.31 | 37.3 |
| 16 | ELURU | NEKURI ANIL KUMAR | 7352851 | 1 | 229895.45 | 48.8 |
| 17 | ELURU | THUMATI NARESH | 7369194 | 1 | 35231.34 | 8 |
| 18 | ELURU | MAMUDURI MAHANKALI | 7370195 | 2 | 340567.51 | 76 |
| 19 | ELURU | PALLI UMA ARAVIND | 7370255 | 1 | 220757.91 | 49.4 |
| 20 | ELURU | CHUNCHULA SATHEESH | 7383713 | 1 | 120129.55 | 27 |
| 21 | ELURU | SENAPATHI BHARANI | 7392494 | 1 | 117825.83 | 27.6 |
| 22 | ELURU | BANDARU SRINIVAS | 7406445 | 2 | 190579.44 | 43.6 |
| 23 | ELURU | NANDURI SRINIVASACHARYULU | 7415341 | 2 | 324577.8 | 74.1 |
| 24 | ELURU | SARAKANAM VASANTHA KUMAR | 7436605 | 1 | 104629.2 | 24 |
| 25 | ELURU | LANKA VEERA VENKATA KISHORE | 7453620 | 1 | 119238.52 | 26.8 |
| 26 | ELURU | MARAGANI SUNIL | 7464120 | 1 | 61509.67 | 13.7 |
| 27 | ELURU | PRADEEP THIVARI | 7575360 | 1 | 99570.92 | 22.3 |
| 28 | ELURU | SHAIK JAMEEL HUSSAIN | 7585458 | 2 | 283164.09 | 64.2 |
| 29 | ELURU | NEELADHRI ROSHINI | 7597900 | 1 | 239507.59 | 54 |
| 30 | ELURU | KALAPALA SURESH BABU | 7605858 | 1 | 18286.63 | 4.1 |
| 31 | ELURU | KAKILETI TARAKA RAMA RAO | 7622538 | 1 | 98630.53 | 22.8 |
| 32 | ELURU | PERUMALLA LAKSHMI GANA SEKHAR | 7662445 | 2 | 222927.89 | 47.9 |
| 33 | ELURU | JONNAKUTI SAI | 7680477 | 1 | 107110.1 | 23.9 |
| 34 | ELURU | ALLAM NAGA MANOHAR | 7706465 | 1 | 119933.58 | 27 |
| 35 | ELURU | ALAHARI SASIKALA | 7706534 | 1 | 183130.36 | 39.2 |
| 36 | ELURU | PERUMALLA VENKATA NARASIMHA RAO | 7707240 | 1 | 186161.3 | 39.6 |
| 37 | ELURU | GUMPA SIVA RAMA KRISHNA | 7709203 | 1 | 274166.44 | 60.1 |
| 38 | ELURU | KALIDASU NAGARAJU | 7712676 | 1 | 70539.24 | 16 |
| 39 | ELURU | MODINI VENKATA JYOTSNA MANI | 7713083 | 1 | 82600.01 | 18.2 |
| 40 | ELURU | VEMURI LAKSHMI | 7716497 | 1 | 541759.04 | 118.7 |
| 41 | ELURU | MUNGARA ABHISHEK | 7717926 | 1 | 9138.02 | 2 |
| 42 | TADEPALLIGUDEM | DUDDE ASHISH RAJ | 4400589 | 1 | 92757.83 | 19.8 |
| 43 | TADEPALLIGUDEM | ARAJYULA PURUSHOTTAMA SURYA PRAKASA RAO | 4417534 | 2 | 565446.82 | 118.7 |
| 44 | TADEPALLIGUDEM | EGALA RAGHU | 7344233 | 1 | 579985.66 | 122 |
| 45 | TADEPALLIGUDEM | SHEK MASTAN BEEBI | 7349389 | 1 | 42956.46 | 9 |
| 46 | TADEPALLIGUDEM | PASUPULETI VIJAY | 7358148 | 1 | 21238.81 | 5 |
| 47 | TADEPALLIGUDEM | MADEPALLI LAKSHMI NARAYANA NARASIMHAM | 7380056 | 1 | 98639.26 | 21 |
| 48 | TADEPALLIGUDEM | MUDU RAJESH | 7383831 | 1 | 293439.77 | 62.6 |
| 49 | TADEPALLIGUDEM | VANKAYALA SRINIVASU | 7456971 | 1 | 463033.37 | 98.9 |
| 50 | TADEPALLIGUDEM | GANGISETTI SUBBARAO | 7462645 | 1 | 70935.51 | 15.1 |
| 51 | TADEPALLIGUDEM | PALLELA VARALAKSHMI | 7471134 | 1 | 38561.76 | 8.1 |
| 52 | TADEPALLIGUDEM | BANDILA LAKSHMI | 7498412 | 1 | 169089.2 | 38.5 |
| 53 | TADEPALLIGUDEM | BAYYE NARESH BABU | 7510893 | 2 | 239350.74 | 51.2 |
| 54 | TADEPALLIGUDEM | KONDAPALLI KOTESWARA RAO | 7512484 | 2 | 623015.44 | 130.7 |
| 55 | TADEPALLIGUDEM | DASARI NANAJI | 7513908 | 1 | 144531.33 | 31 |
| 56 | TADEPALLIGUDEM | GONGALLAMUDI PRASAD | 7514734 | 1 | 47793.59 | 10 |
| 57 | TADEPALLIGUDEM | TETAKALA PURUSHOTTAM | 7534369 | 1 | 61570.48 | 13.1 |
| 58 | TADEPALLIGUDEM | SEELAMSETTI PRASANNA | 7549611 | 1 | 415783.19 | 87.3 |
| 59 | TADEPALLIGUDEM | DURGAPRASAD AMALAPURAPU | 7553606 | 1 | 165451.14 | 35 |
| 60 | TADEPALLIGUDEM | VEERA BRAHMAJI GADHAMSETTI | 7557247 | 2 | 552984.98 | 116 |
| 61 | TADEPALLIGUDEM | YALLA NAGA LAKSHMI NARAYANA | 7590557 | 1 | 99745.45 | 21.2 |
| 62 | TADEPALLIGUDEM | GANTA SATYANARAYANA | 7624125 | 1 | 298350.33 | 62.6 |
| 63 | TADEPALLIGUDEM | DASAM VENKATA SRINIVAS | 7667013 | 2 | 474278.98 | 103.6 |
| 64 | TADEPALLIGUDEM | KOLLI MERI | 7711439 | 1 | 71321.72 | 15.2 |
| 65 | TADEPALLIGUDEM | POLUKONDA SRINU | 7720657 | 1 | 1184369.75 | 253 |
| 66 | AKIVIDU | MUTHYALA NAGA LAKSHMI SAILAJA | 4517199 | 1 | 1016990.42 | 214 |
| 67 | AKIVIDU | MADDA SUNIL SUVARNA KUMAR | 4542453 | 1 | 104641.98 | 22.2 |
| 68 | AKIVIDU | RUDRA PAKA PHANI SHARMA | 4590273 | 1 | 33075.74 | 7 |
| 69 | AKIVIDU | RAPAKA SATTIBABU | 4627471 | 1 | 33271.51 | 7.1 |
| 70 | AKIVIDU | KOLLISETTI SRINIVASA RAO | 7351008 | 1 | 24436.67 | 6 |
| 71 | AKIVIDU | SAKAMURI VENKATARATNAM | 7387973 | 1 | 866757.66 | 182.6 |
| 72 | AKIVIDU | SAKAMURI BAGYALAKSHMI | 7388763 | 1 | 622760.06 | 131 |
| 73 | AKIVIDU | ARASAVILLI SATYA PRASAD | 7435954 | 1 | 197005.13 | 42 |
| 74 | AKIVIDU | KURRA VENKATA MALLIKA | 7443132 | 1 | 1102120.7 | 238 |
| 75 | AKIVIDU | TURALA VIJAYA | 7453368 | 1 | 265607.23 | 55.7 |
| 76 | AKIVIDU | PECHETTI SURESH | 7465486 | 1 | 257743.91 | 54.1 |
| 77 | AKIVIDU | MUTHYALA MANIKYAM | 7551715 | 1 | 1014157.54 | 213.4 |
| 78 | AKIVIDU | KOPPARTHI SOMANNA SOMAYAJI NAIDU | 7554158 | 1 | 614103.54 | 130 |
| 79 | AKIVIDU | KANDULA PEDDINTLU | 7556883 | 1 | 14532.05 | 3.1 |
| 80 | AKIVIDU | CHITTURI ANAND RAJ KUMAR | 7563605 | 1 | 294757.6 | 62.9 |
| 81 | AKIVIDU | DONGA SAI PRAKASH | 7570829 | 2 | 180044.56 | 38.2 |
| 82 | AKIVIDU | MOHAMMAD NAJIA SULTANA | 7588823 | 1 | 444529.49 | 94.8 |
| 83 | AKIVIDU | INAM NANI | 7591320 | 1 | 109657.19 | 23.4 |
| 84 | AKIVIDU | VARADA KALI MATHA | 7594169 | 1 | 431355.18 | 92.1 |
| 85 | AKIVIDU | KESIREDDY RAVALI | 7624077 | 1 | 96462 | 23 |
| 86 | AKIVIDU | KISHORE BABU YARLAPATI | 7631029 | 1 | 65984.7 | 15 |
| 87 | AKIVIDU | BANDI VENKATA SWAMY | 7709109 | 1 | 165600.14 | 35.4 |
| 88 | AKIVIDU | MADEVI PRASANNA KRISHNA | 7711875 | 1 | 278688.79 | 59.6 |
| 89 | AKIVIDU | NADIMPALLI NAGA JYOTHI | 7715685 | 2 | 428295.54 | 89.8 |
| 90 | TANUKU | RALI PANDURANGARAO | 7472652 | 1 | 19920.09 | 4.2 |
| 91 | TANUKU | PALLI LAKSHMANARAO | 7484466 | 1 | 43829.87 | 9.2 |
| 92 | TANUKU | RUDRA MOHAN BABU | 7497327 | 1 | 177190.24 | 37.2 |
| 93 | TANUKU | ANUMOLU VENKATA NAGA VARA PRASAD | 7500799 | 1 | 71382.47 | 15 |
| 94 | TANUKU | YENNI LOKESH VAMSI NARASIMHA | 7517802 | 1 | 393479.35 | 82.8 |
| 95 | TANUKU | CHINTHAPALLI KOTESWARARAO | 7518311 | 1 | 74222.72 | 15.6 |
| 96 | TANUKU | UNDRAJAVARAPU RAVINDRA NATH MURTHY | 7533067 | 1 | 24896.08 | 5.2 |
| 97 | TANUKU | NAGARAJU CHEVURI | 7541411 | 1 | 445477.41 | 94.5 |
| 98 | TANUKU | RAMPALLI SRINIVASA RAMA KRISHNA KIRAN KUMAR | 7542395 | 1 | 1262787.94 | 271.3 |
| 99 | TANUKU | SADANALA DEVI SURYA VARAPRASAD | 7543429 | 1 | 61886.55 | 13.2 |
| 100 | TANUKU | SHAIK ASHA | 7548266 | 1 | 13696.43 | 2.9 |
| 101 | TANUKU | KAMENAHALLI SRINIVAS SNEHA | 7554961 | 1 | 1776323.06 | 362.8 |
| 102 | TANUKU | TADI RAM KUMAR | 7562116 | 1 | 448427.36 | 94.2 |
| 103 | TANUKU | BONAM DURGARAO | 7570112 | 1 | 396655.92 | 84.1 |
| 104 | TANUKU | KOLLA NAGA SATYA RAJESWARI | 7588699 | 1 | 68112.56 | 14.5 |
| 105 | TANUKU | ISUKAPATI PRIYADARSHINI | 7599426 | 1 | 1009174.55 | 214 |
| 106 | TANUKU | CHALAPAREDDY MAHESWARI RAMBAI | 7608720 | 1 | 350585.27 | 73.6 |
| 107 | TANUKU | KATTA CHINNA LAKSHMI | 7608780 | 1 | 275852.97 | 59 |
| 108 | TANUKU | PIDAKALA SRIDHAR | 7615766 | 1 | 87802.57 | 18.4 |
| 109 | TANUKU | CHINTAPALLI PADMARAO | 7625434 | 1 | 1440121.66 | 303.5 |
| 110 | TANUKU | MUDUNURI VENKATA UMA DEVI | 7626040 | 1 | 35094.08 | 7.4 |
| 111 | TANUKU | YARRAMSETTI ARUNA | 7626884 | 1 | 9141.11 | 1.9 |
| 112 | TANUKU | VEERINA VENKATESH | 7635198 | 1 | 799123.91 | 170.3 |
| 113 | TANUKU | MANDAVALLI SURYARAO | 7643567 | 1 | 17764.8 | 3.8 |
| 114 | TANUKU | CHINTHADA KRISHNA | 7663824 | 1 | 2226547.86 | 470 |
| 115 | TANUKU | CHELLANGI ARUN KUMAR | 7675446 | 1 | 72916.21 | 15.6 |
| 116 | TANUKU | PANGAM KANAKA MAHALAKSHMI SWETHA | 7678562 | 1 | 536516.91 | 114.2 |
| 117 | TANUKU | NEELAPU RAMAKRISHNA | 7686023 | 1 | 26023.58 | 5.5 |
| 118 | TANUKU | BHIMAVARAPU SRINUVASU | 7688170 | 1 | 28200.1 | 6 |
| 119 | TANUKU | JUTTIGA HARICHANDRA PRASAD | 7698783 | 1 | 71964.18 | 15.1 |
| 120 | TANUKU | ADAPA SUJATHA | 7707030 | 1 | 599224.53 | 127.5 |
| 121 | TANUKU | SUMALA ANJANEYULU | 7707396 | 1 | 143066.78 | 30 |
| 122 | TANUKU | ARIGELA SURESH | 7709250 | 1 | 35770.59 | 7.6 |
| 123 | TANUKU | PINNINTI LAKSHMI | 7710945 | 1 | 75206.45 | 15.8 |
| 124 | TANUKU | PONNADA RAMESH | 7712295 | 1 | 32026.99 | 7.5 |
| 125 | TANUKU | KAKARLA ANITHA LAKSHMI | 7714781 | 1 | 425057.77 | 90 |
| 126 | TANUKU | MUPPIDI DORABABU | 7715289 | 1 | 91683.53 | 19.4 |
| 127 | TANUKU | KOVVURI VENKATAREDDY | 7715305 | 1 | 412486.62 | 86.5 |
| 128 | TANUKU | KODAMANCHILI DHANARAJ | 7716434 | 1 | 36327.35 | 7.7 |
| 129 | TANUKU | MADDURI BALAJI | 7717258 | 5 | 823739.31 | 173.2 |
| 130 | TANUKU | POLUMATI VINOD KUMAR | 7717266 | 1 | 325648.84 | 68.3 |
| 131 | TANUKU | KARRI SRINIVASA REDDY | 7717413 | 1 | 337882.93 | 70.9 |
| 132 | TANUKU | NEELAPU LAKSHMI PRAMEELA | 7717538 | 1 | 277991.62 | 58.3 |
| 133 | TANUKU | NUKAVALLI ARUN KUMAR | 7717876 | 1 | 240200.72 | 50.4 |
| 134 | TANUKU | VEERABHADRARAO . | 7718295 | 2 | 286311.32 | 60.1 |
| 135 | DEVARAPALLI | PENMETSA ANJANEYARAJU | 4628473 | 1 | 44306.07 | 9.6 |
| 136 | DEVARAPALLI | PEDAPATI DIVYA | 4629038 | 1 | 149004.27 | 32 |
| 137 | DEVARAPALLI | KARUTURI PUSHPAVATHI | 4633013 | 2 | 235370.15 | 49.9 |
| 138 | DEVARAPALLI | SIMHADRI JITENDRA | 7552631 | 1 | 119317.02 | 25.1 |
| 139 | DEVARAPALLI | EEROTHU SRIHARI PRASAD YADAV | 7581490 | 1 | 16759.35 | 3.7 |
| 140 | DEVARAPALLI | BIMUDU SATYA DURGAPRASAD | 7589649 | 1 | 108102.96 | 23 |
| 141 | DEVARAPALLI | KAVALA SIVA PRASAD | 7594596 | 1 | 1117823 | 236 |
| 142 | DEVARAPALLI | KURISETI RAMARAJU | 7606659 | 1 | 133167.38 | 28 |
| 143 | DEVARAPALLI | BANDARU KUMAR | 7611193 | 1 | 72843.36 | 15.5 |
| 144 | DEVARAPALLI | KONDAPALLI SATYASAI | 7642198 | 1 | 67311.78 | 15 |
| 145 | DEVARAPALLI | POLISETTI VIGNESWARARAO | 7678213 | 1 | 60606.56 | 12.7 |
| 146 | DEVARAPALLI | PENUMATSA VEERANJANEYA RAJU | 7698467 | 1 | 13243.82 | 2.8 |
| 147 | DEVARAPALLI | NALLAM DIVYA | 7706760 | 2 | 871097.03 | 185.5 |
| 148 | DEVARAPALLI | CHALLAGOLLA SESHUBABU | 7706781 | 1 | 1267312.65 | 270.9 |
| 149 | DEVARAPALLI | BATHINI SRINU | 7707784 | 1 | 71858.3 | 18 |
| 150 | DEVARAPALLI | KOYA SIVA RAMA KRISHNA | 7715538 | 3 | 1682287.17 | 354.1 |
| 151 | NARASAPUR | GURAJAPU NAGA VENKATA CHANDRASEKHAR | 4592625 | 1 | 329582.23 | 69.4 |
| 152 | NARASAPUR | CHERUKURI SATYA RAMA RAJESH KHANNA | 4594815 | 1 | 53943.39 | 11.5 |
| 153 | NARASAPUR | YARRAMSHETTY NAGA DURGA VARA PRASAD | 4602937 | 1 | 75861.48 | 16 |
| 154 | NARASAPUR | GUDURI SRINIVASA RAO | 4630239 | 1 | 18853.14 | 4 |
| 155 | NARASAPUR | KALEPU RAVI KANTH | 4635455 | 1 | 211287.46 | 44.2 |
| 156 | NARASAPUR | DUDI DURGA PRASAD | 4638073 | 1 | 103532.17 | 21.7 |
| 157 | NARASAPUR | KESABOINA CHANDRA MOULI | 4639148 | 2 | 218203.79 | 45.8 |
| 158 | NARASAPUR | CHINIMILLI HANUMANTHA RAO | 7691795 | 1 | 487547.88 | 102.9 |
| 159 | NARASAPUR | MEKALA VENKATARAJU | 7709882 | 1 | 247176.17 | 52.6 |
| 160 | NARASAPUR | NARINA VENKATA RAO | 7715709 | 2 | 363733.8 | 76.9 |
| 161 | NARAYANAPURAM | CHIMMILI PARVATHI | 7677581 | 1 | 91813.41 | 19.3 |
| 162 | NARAYANAPURAM | KALAVA SOMULU | 7717757 | 1 | 34433.89 | 7.2 |
| 163 | NARAYANAPURAM | DASARI SUNDRA PREM KIRAN | 7717883 | 1 | 333612.19 | 70 |
| 164 | NARAYANAPURAM | BEJJI DURGARAO | 7719856 | 1 | 99953.65 | 21 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

Authorised Officer
CSB Bank

WEST GODAVARI | 29th December 2023.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# కలిదిండి మార్కెట్ యార్డ్ చైర్మన్గా కొల్లాటి సత్యనారాయణ



ముదినేపల్లి డిసెంబర్ 28( ప్రభాతవార్త). కలిదిండి మండలం మట్టకుంట గ్రామానికి చెందిన అగ్నికుల క్షత్రియ కు చెందిన కొల్లాటి సత్యనారాయణ గురువారం కలిదిండి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేశారు. సత్యనారాయణ గతంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో గ్రామ సర్పంచ్ గా గ్రామ ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ప్రజల మన్ననలు పొంది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కొనసాగుతూ నియోజకవర్గ అధిష్టానం దృష్టిలో గొప్ప నాయకుడిగా పేరు తెచ్చుకొని మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి సంపాదించుకున్నారు. వైస్ ప్రెసిడెంట్ గా ముదినేపల్లి మండలం వాడాలి గ్రామానికి చెందిన బత్తిన కిషోర్ ను నియమించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల కు పెద్దపీట వేస్తారని బీసీల పట్ల ఆయనకు ఉన్నటువంటి అభిమానాన్ని పదవుల రూపాన నెరవేర్చి నాయకుడని కొనియాడారు. అనంతరం కైకలూరు నియోజకవర్గం శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ మంగళ వెంకటరమణ మాట్లాడుతూ ఎన్నో ప్రభుత్వాలు మరినప్పటికీ అగ్నికుల క్షత్రియలను ఏ ఒక్క ప్రభుత్వము పరిగణలోకి తీసుకోలేదని జగన్మోహన్ రెడ్డి మత్స్యకార కుటుంబాలలో కాంతులు నిలిపారని తెలిపారు.

**మమేకమైన అగ్నికుల క్షత్రియులు.**

తమ వర్గానికి చెందిన సత్యనారాయణ కు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి రావటం తో నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో అగ్నికుల క్షత్రియులు సభా ప్రాంగణానికి భారీగా హాజరయ్యారు అల్లూరు గ్రామానికి చెందిన ఫిషర్మెన్ సొసైటీ ఆధ్వర్యంలో ర్యాలీగా వచ్చి సత్యనారాయణకు సన్మాన కార్యక్రమాలు చేసి తమ నాయకుడు పట్ల ఉన్నటువంటి గౌరవాన్ని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ చైర్మన్ తిరుమని నాగరాజు, నరసాపురం మున్సిపల్ చైర్మన్ జై రాజు, వెంకటరమణ, డైరెక్టర్ బంధన పూర్ణ, అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ ప్రధాన కార్యదర్శి తిరుమని శ్రీనివాసరావు, ముదినేపల్లి మండల ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు మొట్రూ బాబు, రాచూరి రాధా, అల్లూరు ఫిషర్మెన్ సొసైటీ మాజీ అధ్యక్షులు నీలిపల్లి పైడ్రాజు తదితరులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# పెన్షన్ ఇకపై 3000 నేతలు హర్షం

## వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్య మంత్రి



భీమవరం డిసెంబరు 28 ప్రభాత వార్త : నూతన సంవత్సరం జనవరి 1,2024 నుంచి వైయస్సార్ పెన్షన్ కానుక కింద సామాజిక పెన్షన్లను 2750 రూపాయల నుంచి 3000 రూపాయలకు పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకునుట నిరుపేదలకు గొప్పవరం అని శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు అన్నారు.తాడేపల్లి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి గురువారం వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వైయస్సార్ పెన్షన్ కానుక, వైఎస్ఆర్ చేయూత, వైయస్ఆర్ ఆసరా తదితర పథకాలను అమలులో సన్నద్ధతపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వర్చువల్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టరేటు వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి డా. కారుమూరి వెంకట నాగేశ్వరావు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, నరసాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాద రాజు, జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి, శాసనమండలి సభ్యులు కవురు. శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు తిలకించారు.మొదటగా ఈ పథకాల అమలు చేయడంలో సన్నద్ధత గురించి ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు.క్రొత్త సంవత్సరంలో నాలుగు పథకాలు లాంఛనంగా ప్రారంభిస్తున్నామని ఒకటి 2750 నుండి 3000 వేల రూపాయలు పెన్షన్ పెంపుదల, వైయస్సార్ ఆసరా, చేయూత,విజయవాడలో సుమారు 19 ఎకరాలలో 404 కోట్ల రూపాయలతో నిర్మించిన 125 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభించడం జరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు.ప్రతినెల ఒకటవ తారీఖునే సెలవు, పండుగ గాని సంబంధం లేకుండా గుడ్ మార్నింగ్ చెప్పి అవ్వ, తాతలకు పెన్షన్లు అందించుట చాలా మంచి కార్యక్రమం అని గర్వపడు తున్నానని ముఖ్యమంత్రి అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం లేని విధంగా మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలు సమృద్ధిగా అమలవుతున్నా యన్నారు. ప్రభుత్వం ఏ పథకం ప్రవేశపెట్టినా మారుమూల పల్లెల ప్రతి ఒక్కరికి తెలిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండలాల్లో జరిగే కార్యక్రమాలలో శాసన సభ్యులు,శాసనమండలి సభ్యులు అధికారులు పాల్గొనాలని, జిల్లా ప్రధాన కార్యాలయంలో జరిగే ప్రోగ్రామ్ లో మంత్రులు జిల్లా కలెక్టరు పాల్గొనాలని ముఖ్యమంత్రి తెలిపారు.సామాజిక న్యాయానికి ప్రతిరూపంగా విజయవాడలో సుమారు 19 ఎకరాలలో 404 కోట్ల రూపాయలతో నిర్మించిన 125 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని 19 న నా చేతుల మీదుగా ప్రారంభించుట ఒక గొప్ప అదృష్టంగా భావిస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రపౌరసరఫరాలు,వినియోగదారుల శాఖ మంత్రి డా. కారుమూరి వెంకట నాగేశ్వరావు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, నరసాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాద రాజు, జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి, శాసనమండలి సభ్యులు కవురు. శ్రీనివాస్, క్షత్రియ కార్పోరేషన్ చైర్మన్ పాతపాటి. శ్రీనివాసరాజు,యంబిసి చైర్మన్ పెండ్ర.వీరన్న,డిసిసిబి చైర్మన్ పివియల్ నరసింహారాజు, పాలకొల్లు నియోజకవర్గం ఇన్చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు ( గోపి), సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





**పాలకొల్లు 18 వ వార్డులో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని సన్మానం అందుకున్న వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ గుడాల గోపాలరావు గోపి పాస్టర్స్ ఆర్టిస్ట్ ఉదయ్ పలువురు వైసీపీ నాయకులు సంఘ నాయకులు. ప్రభాతవార్త పాలకొల్లు**

# 220 కిలోల గంజాయి స్వాధీనం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఎస్ఈబీ అధికారులకు అందిన సమాచారం మేరకు ఏలూరు జిల్లా జీలుగుమిల్లి చెక్ పోస్టు వద్ద గురువారం 220 కిలోల గంజాయి అక్రమంగా ఎగుమతి అవుతున్న లారీని స్వాధీనపర్చుకున్నామని ఎస్ఈబీ జిల్లా అడిషినల్ ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు జంగారెడ్డిగూడెంలో విలేఖర్లకు తెలిపారు. అహ్మద్నగర్ జిల్లా నుంచి తెలంగాణా రాష్ట్రానికి వెళ్తున్న ఎంహెచ్16 ఏవై 6456 నెంబరు గల లారీని ఎస్ఈబీ అధికారులు, సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించగా, లారీ కేబిన్లో రహస్యంగా దాచిన 220 కిలోల 110 ప్యాకెట్ల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని, దీని విలువ సుమారు రూ. 22లక్షలు వరకు ఉంటుందన్నారు. ఈ గంజాయి అక్రమ రవాణా చేస్తున్న లారీ ఓనర్ సందీప్, మరొక వ్యక్తి ప్రకాష్ను అరెస్టు చేసి, స్వాధీనపర్చుకున్న వాహనాన్ని గంజాయిని జంగారెడ్డిగూడెం ఎస్ఈబీ కార్యాలయానికి తరలించామని తెలిపారు. నిందితుడు వద్ద నుంచి మూడు సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని, వాటి ఆధారంగా గంజాయి అక్రమ రవాణాలో ఎగుమతి, దిగుమతిదారుల వివరాలు సేకరించి వారిని కూడా త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు. ఈ దాడిలో జంగారెడ్డిగూడెం ఎస్ఈబీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, టాస్క్ఫోర్స్ జిల్లాఅధికారి ధనరాజుల కృషి ఎంతో ఉ ఒదన్నారు. 100 కిలోల గంజాయికి పైగా స్వాధీనం చేసుకున్న కేసుల్లో ప్రతిభకనబర్చిన అధికారులను, సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం, కమిషనర్లు నగదు ప్రోత్సాహక బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎస్ఈబీ జంగారెడ్డిగూడెం ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంతోనే సమానత్వం సాధ్యం : డిసీసీ రాజనాల

### -ఏలూరులో ఘనంగా 139వ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ప్రభాతవార్త–ఏలూరు : దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే మత, కుల, వర్ణ వివక్ష లేకుండా సౌభ్రతత్వం, సమానత్వంతో ప్రజలు కలసి ఉంటారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు అన్నారు. దేశ భద్రతకు తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అందుకోసం ప్రతీ కార్యకర్త కూడా సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ 139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సేవాదళ్ గౌరవ వందనం స్వీకరించి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసారు. అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజనాల మాట్లాడుతూ దేశ సమగ్రతకు, ప్రజాస్వామ్యానికి ఆనాటి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆత్మ త్యాగాలు, పోరాట పటిమలు స్వాతంత్రం సాధించడానికి వీలు కలిగిందన్నారు. ఆనాటి త్యాగదనుల ఘనత వారి ఆశయాలకు అనుగుణంగా దేశంలోని ప్రతీ పౌరుడు నడుచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి గౌతు సత్యేంద్ర, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొల్లి రామ్మోరి రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ గౌడు రంగ బాబు, దండుబోయిన చంద్రశేఖర్, నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రతాప బాల వెంకట సుబ్రహ్మణ్య శర్మ, బిసి సెల్ ప్రెసిడెంట్ వైవి. మల్లేశ్వరరావు, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ నలగట్ల అనీల్ మాణిక్యం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పు మురళీకృష్ణ, నగర కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు కొమ్మన సాంబశివరావు, ఎస్. గణపతిరాజు, నగర కాంగ్రెస్ కార్యదర్శి వై.నాగేంద్ర, సేవాదళ్ సుబ్బారావు మీడియా ప్రతినిధి సతీష్ రాయల మరియు కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు భీమవరం ముస్తాబు

- హెలిపాడ్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు రోప్ ప్రొటెక్షన్
- రైలు అండర్ వంతెన నుంచి బైపాస్ వరకు బారికేయిడ్లు
- బస్సుతో ట్రైలర్ రన్ను నిర్వహణ



భీమవరం.... ప్రభాతవార్త ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భీమవరం పర్యటనకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. వన్ టౌన్ లోని హెలి ప్యాడ్ నుంచి రెండో పట్నం అండర్ రైలు వంతెన కింద నుంచి గూడెం రోడ్ లో నుండి బైపాస్ సభ వేదిక వద్దకు సుమారు 2.5 కిలోమీటర్లు ముఖ్యమంత్రి బస్సులో ప్రయాణం చేసే విధంగా ఏర్పాటు చేశారు. దారి పొడవునా అంబేద్కర్ సెంటర్ వరకు రోప్ పార్టీ ద్వారా ప్రొటెక్షన్ ఉంటుంది. అండర్ రైల్వే వంతెన దగ్గర నుంచి సభా వేదిక వర్గం వద్ద వరకు బార్కెట్లు ఏర్పాటు చేశారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు పోలీసులు పకడ్బందీగా



నిర్వహించారు. గురువారం సాయంత్రం సీఎం ప్రయాణించే బస్సును ట్రైలర్ రన్ నిర్వహించారు. ఎలిఫెంట్ నుంచి బహిరంగ వేదికకు, అక్కడి నుంచి తిరిగి లోపల మైదానం వరకు ఈ ట్రైలర్ రన సాగింది.



ఇక బార్కెట్లు ఏర్పాట్లతో తాడేపల్లిగూడెం రోడ్లో చిరు వ్యాపారులు అందరికీ రేపు సెలవు ఇచ్చేశారు. అలాగే ఎమ్మార్వో ఆఫీస్ మున్సిపాలిటీ రోడ్లలో కూడా చిన్న వ్యాపారులు తోపుడుబండ్ల వారు అక్కడ వ్యాపారాలు చేయకుండా వాయిదా వేసుకోవాలని అధికారులు నోటీసులు జారీ చేశారు. మరోవైపు ఈ సభ వేదికకు 20,000 మందిని తీసుకొచ్చేందుకు అధికారులు ప్రజాప్రతినిధులు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే బహిరంగ సభ లోపల వేదికలో కేవలం 9000 మందికి మాత్రమే కుర్చీలు చేశారు. విద్యా దీవెన పొందే విద్యార్థులు, వారి తల్లితండ్రులు తోపాటు డ్వాక్రా సంఘాలను పెద్ద ఎత్తున సమీకరిస్తున్నారు. వేదిక నిండి బాగా బయట వేల సంఖ్యలో ఉండే అవకాశం ఉంది.



# భూ హక్కు చట్టం పోరాటం అందరి బాధ్యత

- న్యాయవాదుల పోరాటం ప్రజల కోసమే
- అన్ని రాజకీయ పార్టీలు ఉద్యమాన్ని స్వీకరించాలి
- న్యాయవ్యవస్థకి అత్యంత ప్రమాదం
- నిరాహార దీక్షలో 50 మంది న్యాయవాదులు



నరసాపురం, ప్రభాతవార్త : ప్రభుత్వం తీసుకువచ్చిన ఆంధ్రప్రదేశ్ భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ నరసాపురం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో న్యాయవాదులు గురువారం నాడు స్థానిక బస్ కాంప్లెక్స్ వద్ద సామూహిక నిరాహారదీక్ష నిర్వహించారు.. తొలుత కోర్టు నుండి ర్యాలీ నిర్వహించిన న్యాయవాదులు అంబేద్కర్ విగ్రహానికి, మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసారు.. దీక్షా శిబిరాన్ని సీనియర్ న్యాయవాది జి.వి.కె.రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టం వల్ల ప్రజల హక్కులకు తీరని నష్టం జరుగుతుందన్నారు. ప్రజల భూహక్కుల రక్షణ కోసం ఇప్పటికే పలు చట్టాలు ఉన్నాయన్నారు. వాటిని కాదని తెచ్చిన కొత్త చట్టం వల్ల సమాజంలో కొత్త వివాదాలు తలెత్తుతాయన్నారు. రెవెన్యూ అధికారులు నిష్పక్షపాతంగా భూ వివాదాలు పరిష్కరించే అవకాశం లేదన్నారు..శాసనమండలి సభ్యులు ఇళ్ళ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కొత్త భూ హక్కు చట్టం వల్ల ప్రజల ఆస్తులకు భద్రత లేకుండా పోతుందన్నారు. భూ హక్కులకు సంబంధించిన వివాదాలను జిల్లాల్లో ఏర్పాటు చేసే ట్రిబ్యునళ్ళు పరిష్కరించలేవన్నారు. న్యాయస్థానాలను కాదని రెవెన్యూ అధికారులకు భూ వివాదాల పరిష్కార అధికారాన్ని అప్పగించడం తగదన్నారు. దీనివల్ల భూ హక్కులపై రాజకీయ ప్రాబల్యం పెరిగి ప్రజలకు తీవ్ర నష్టంజరుగుతుందన్నారు.అందువల్ల



వెంటనే కొత్త భూ చట్టాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేసారు.. శాసనసభ లో తెలుగు దేశం పక్ష ఉపనాయకులు, పాలకొల్లు శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ కొత్త గా తెచ్చిన భూ హక్కు చట్టం అత్యంత దుర్మార్గమైన చట్టమని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తన భూ దాహం కోసం కొత్త చట్టాన్ని తీసుకు వచ్చారన్నారు. ఈ చట్టం తో ప్రజల భూములు దౌర్జన్యపూరితంగా అన్యాక్రాంతం అవుతాయన్నారు..ప్రజల రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ విచ్చలవిడి భూ దోపిడీ కోసం హడావుడిగా ఈ చట్టాన్ని తీసుకువచ్చారన్నారు.. ఈ చట్టం ప్రజలు అప్రమత్తమై ఈ చట్టానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.. తక్షణమే ఈ చీకటి చట్టాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేసారు.. న్యాయవాదులు సరిపల్లి రామసత్తయ్య అనుబాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఏం జరుగుతుందో న్యాయవాదులు తమ కోసం కాకుండా ప్రజల కోసం పోరాడుతున్నారన్నారు. న్యాయవాదులుకు సంఘీభావం చెప్పడం కాకుండా రాజకీయ పార్టీలు ఉద్యమాన్ని ముందుకు తీసుకు వెళ్లాల్సిన అవసరం ఎంత ఉందన్నారు. ఈ చట్టం వల్ల ప్రజలు ముఖ్యంగా పేదలు నష్టపోతారని హెచ్చరించారు. దేశం నాయకుడు దేశం నాయకుడు పి రామరాజు మాట్లాడుతూ ఈ చట్టం ఎంత ప్రమాదకరమైనదో తాను స్వయంగా అనుభవించానని తెలిపారు. ఇంకా చట్టం అమల్లోకి రానందున తాను కోర్టులో న్యాయం పొందాలని తెలిపారు.ఈ దీక్షలో బార్ అసో నాయకులు చల్లా దానయ్య నాయుడు, అందే మణి, ఆర్.జి.కుమార్, కొప్పినీడి చిట్టి పద్మజ, బళ్ళ శ్రీహరి, నారిన శ్రీనివాసరావు, సోడదాసి శ్రీధర్, దొంగ నరసింహరాజు, ఓసూరి జ్యోతి మాంగళ్య, ధనాల ఛాముండేశ్వరి, కోపల్లె శిరీష, పులపర్తి హర్షవర్ధన్, తానుకొండ సంతోష్ కుమారి, సరిపల్లి సీతాస్మిత, కంభాల స్వర్ణ, చల్లా జ్యోతి, ఆర్.జెస్సీకళ, అడబాల సుజాత, బొద్దు ప్రగతి, పోలిశెట్టి శ్రీరఘురామారావు, పుప్పాల వెంకట కృష్ణా రావు, చేగొండి బాలాజీ, నూకల వెంకట సుబ్రమణ్యం, ఉల్లంపర్తి





సత్యనారాయణ, గోడి సత్యనారాయణ, నెక్కంటి క్రాంతి కుమార్, కె.అమరేశ్వరరావు, మహమ్మద్ ఇక్బాల్ బాషా, మేడపాటి గంగాధర రెడ్డి, వైదాని నాగేశ్వరరావు, గన్నాబత్తుల వల్లభరావు, కోటిపల్లి శ్రీనివాసమూర్తి, చెన్నూరి వెంకటేశ్వరరావు, చొప్పల అశోక్, గునిశెట్టి శ్రీనివాసరావు, కొత్తపల్లి రమేష్, నక్కా కుమార్ రత్నం, కొమ్ముల నారాయణ మూర్తి, ఈదా జేసుదాసు, బోళ్ళ విశ్వేశ్వర రావు, ,మిరియాల కొండలరావు, కొప్పర్తి వెంకట్, గోరింకల వినోద్ కుమార్, కడలి వెంకట సత్యనారాయణ, మల్లపూడి మోహన్, సి.హెచ్. శ్రీరామ చంద్రమూర్తి, న్యాయవాద గుమస్తాల సంఘం నాయకులు కురెళ్ళ పాండురంగారావు తదితరులు నిరాహారదీక్షలో పాల్గొన్నారు... మాజీ శాసనసభ్యుడు కొత్తపల్లి జానకిరామ్, తెలుగు దేశం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ పొత్తూరి రామరాజు, జనసేన నియోజకవర్గ ఇన్ ఛార్జ్ బొమ్మిడి నాయకర్, సి.పి.ఎం.నాయకులు కవురు పెద్దిరాజు, ముచ్చర్ల త్రిమూర్తులు, సి.పి.ఐ నాయకులు నెక్కంటి సుబ్బారావు, ఆరేటి మృత్యుంజయ, బి.జె.పి.నాయకులు నారిన తాతాజీ, ఉన్నమట్ల కపర్ది,మేకల సతీష్, వై.ఎన్.కళాశాల సెక్రటరీ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ రావు, డాక్టర్ ఇలపకుర్తి ప్రకాష్ తదితరులు దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలియ జేసారు.

# నేడు పూజిత అక్షంతలు గ్రామోత్సవం

ఆగిరిపల్లి డిసెంబర్ 28 ప్రభాతవార్త : ఆగిరిపల్లి పరిసర గ్రామాల రామభక్తులు సమక్షంలో స్పర్శ కార్యక్రమం అనంతరం పూజించిన అక్షింతలు సాయంత్రం మూడు గంటల నుంచి గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుందని రామభక్తులు తెలిపారు . అయోధ్యలో దివ్య భవ్య రామ మందిర నిర్మాణం జనవరి 22వ తేదీన అయోధ్యలో రామ జన్మభూమిలో ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుంది. ఈ సందర్భంగా స్వామివారిని పూజించిన పూజిత అక్షతలు స్వామివారి ఆశీస్సులు అందరి హిందూ బంధువుల కుటుంబాలకు అందాలనే సత్సంకల్పంతో రామ జన్మభూమి తీర్థ క్షేత్ర వారు పూజించిన అక్షింతలను మన గ్రామానికి పంపారు. ఈ గ్రామోత్సవము స్థానిక రామాలయం నుండి బయలు దేరుతుందని రామ భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ బంధువులందరూ తప్పనిసరిగా పాల్గొనవలసిందిగా వారు కోరారు.

# ల్యాండ్ టైట్లింగ్ జీవోను రద్దు చేయాలి



కైకలూరు డిసెంబర్ 28(ప్రభాతవార్త) : ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను వెంటనే రద్దు చేయాలని కైకలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు మాడెం వీర వెంకట సత్యనారాయణ డిమాండ్ చేశారు. స్థానిక కోర్టు సముదాయాల ఎదురుగా నిరసన శిబిరాన్ని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి రిలే దీక్షలు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 512 తో పలు ఇబ్బందులు ఏర్పడనున్నాయన్నారు. ఈ జీవో పేదల పాలిట గొడ్డలి పెట్టు వంటిదని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఓ అధికారి నిర్ణయంతో భూ హక్కులను బదిలాయించడం అశాస్త్రీయ మన్నారు. భూ వివాదాలు న్యాయస్థానం ద్వారా మాత్రమే పరిష్కరించుకోవడం సమంజసం అన్నారు. సీనియర్ న్యాయవాదులు గొర్తి ప్రభాకర్ దీక్షితులు, గురజాడ ఉదయశంకర్, మాడపాటి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం తెచ్చిన జీవో ప్రజల పాలిట యమపాశం లాంటిదని అన్నారు. దీనివల్ల పేద ప్రజలకు తీవ్ర నష్టం చేకూరుతుందని, ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ జీవోతో వివాదాలు మరింత ఎక్కువ అవుతాయని పేర్కొన్నారు. ప్రజా వ్యతిరేక చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బార్ కార్యవర్గ సభ్యులు ఆంధ్రప్రదేశ్ భూ హక్కుల చట్టం పూర్తిగా లోప భూయిష్టమని తెలిపారు. ప్రజలు కూడా దీనిపై అవగాహన కలిగి జీవోను రద్దు చేసే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ చట్టాన్ని చీకటిచట్టంగా పలువురు న్యాయవాదులు అభివర్ణించారు. ప్రభుత్వ జీవో కారణంగా పలు అనర్ధాలు మినహా ప్రజలకు ఎటువంటి ప్రయోజనం లేదని చెప్పారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎం ఎస్ ఎస్ రాజు, జనరల్ సెక్రెటరీ బి లక్ష్మణరావు, జాయింట్ సెక్రెటరీ చావలి శంకర శాస్త్రి, లైబ్రరీ సెక్రెటరీ కె రమాదేవి, ట్రెజరర్ జయ మంగళ గంగ ఫణీంద్ర లక్ష్మి న్యాయవాదులు తుమ్మలపల్లి బాలకృష్ణారావు, కారే శరత్ బాబు, అడ్డగర్ల రాంబాబు, కె కోటయ్య, ఎండి గాలిబ్, బి ఇందిర, గంగాధర్ రావు, బి శ్రీనివాసరావు, రవిబాబు, వెంకటప్పయ్య, షేక్ నజీమా, సుబ్రహ్మణ్యం, శ్యామ్, రత్నరాజు, జయప్రకాష్, జితేంద్ర, దేవరపల్లి శివప్రసాద్, మమత శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే నిమ్మల ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

పాలకొల్లు ప్రభాతవార్త : పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ప్రతి ఏటా జరిపే క్రిస్మస్ పండగ వేడుకలను ఈనెల 29వ తేదీ శుక్రవారం నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేశారు. ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద సాయంత్రం ఐదు గంటలనుంచి ప్రారంభమవుతాయి. ప్రముఖ ప్రసంగికులచే ఏసుక్రీస్తు బోధన, ప్రసంగాలు, వివిధ సంస్కృతిక కార్యక్రమాలు వంటివి జరుగుతాయి. క్రీస్తు బోధనలు విని క్రీస్తు ఆరాధనలో తరించాలని క్రైస్తవ సోదరీ సోదరులు , అందరూ పాల్గొనాలని ఎమ్మెల్యే రామానాయుడు కోరారు.

# నిడదవోలులో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



నిడదవోలు డిసెంబర్ 28 (ప్రభాతవార్త) : పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కారింకి వెంకటేశ్వర రావు అధ్యక్షతన స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న మహానుభావులు మేధావులు భారతదేశ భవిష్యత్తుని గురించి ఆలోచించి కాంగ్రెస్ పార్టీని స్థాపించారని స్వాతంత్ర్యం వచ్చే నాటికి కనీసం గుండి సూది కూడా తయారు చేసుకోలేని పరిస్థితిలో నుండి ఈరోజు మన దేశం ప్రపంచ దేశాల్లోనే అగ్రగామిగా వెలుతుందంటే దానికి కారణం కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన రూపకల్పన అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చిన్నం మురళీకృష్ణ, తూర్పుగోదావరి జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు కారింకి వెంకట నాగేంద్రబాబు, మండల అధ్యక్షులు స్థానాపతి ఉషారాణి, షేక్ కాసీం, కొనిజేటి వెంకటనారాయణ, జిలాని, జహ, తివనాని వెంకటరమణ, మహమ్మద్ అన్వర్ ఖాన్, జమీర్ ఖాన్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జంగారెడ్డిగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి ఏడవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అచ్యుత శ్రీనివాసరావు మాట్లాడుతూ త్వరలోనే గ్రామ సభలు నిర్వహించి, సామాన్యులకు ఈ చట్టం వల్ల వచ్చే నష్టాలను వివరిస్తామన్నారు. ఈ దీక్షల్లో న్యాయవాదులు దగ్గు కృష్ణ, విత్తనాల రాజు, బల్లే సాయికుమారి, శ్రావణి, తోట పద్మిని కూర్చున్నారు. దీక్షా శిబిరాన్ని సీఐటీయు నాయకురాలు ఎస్కే.సుభాషిణి ఆధ్వర్యంలో సభ్యులు సందర్శించి, సంఘీభావాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు తల్లాడి అశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఏవీవీ.భువనేశ్వరి, ప్రధాన కార్యదర్శి పాశం ప్రతాప్, కోశాధికారి మానికల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మండల వైసీపీ యూత్ అధ్యక్షులుగా కొవ్వూరి నియామకం



పెనుమంట్ర, డిసెంబర్–28, ప్రభాతవార్త: పెనుమంట్ర మండల వైసీపీ యూత్ అధ్యక్షులుగా గ్రామానికి చెందిన కొవ్వూరి మోహన్ రెడ్డి నియామకం అయ్యారు. వైకాపా ఆవిర్భావం నుండి పార్టీలో ఉంటూ పార్టీ కోసం కష్టపడ్డ వ్యక్తిని ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు గుర్తించి నియమించడం అభినందనీయం అని వైకాపా నాయకులు తేతలి సుధీర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల్లో ఉన్నా యువతను కలుపుకుని ముందుకు సాగి పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు. రాబోయే రోజుల్లో మరోసారి వైసీపీ జెండాను ఎగర వేసి 2024లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా, రంగనాథ రాజుని ఆచంట ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా విజయం కొరకు శక్తి వంచన లేకుండా చేస్తానన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వం ప్రతిపక్షాలకు గట్టిగా బుద్ధి చెప్పనుందని తెలిపారు. రాష్ట్రం వైకాపా ప్రభుత్వం లో అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని అన్నారు. అభివృద్ధిని చూడలేక ప్రతిపక్షాలు ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నాయన్నారు. నవరత్నాలు అమలు కావాలంటే తిరిగి ప్రజలు జగనన్నను ముఖ్యమంత్రి చేయాలని పిలుపు నిచ్చారు.

# రాష్ట్రంలో రాక్షస పాలన అంతమొందించడానికే టిడిపి, జనసేన కలయిక జరిగింది

ప్రభాతవార్త–ఏలూరు : రాష్ట్రంలో రాక్షస పాలన అంతమొందించడానికే టీడీపీ, జనసేన పార్టీల కలయిక జరిగిందని, వైసీపీ ప్రభుత్వ పతనానికి ఉమ్మడి కార్యాచరణతో ముందుకు వెళ్ళి రానున్న ఎన్నికల్లో కూటమి జెండా ఎగురవేసి తీరుతామని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ బడేటి చంటి, జనసేన ఇంఛార్జ్ రెడ్డి అప్పలనాయుడు స్పష్టం చేశారు. ఏలూరు పవర్ పేటలోని జనసేన కార్యాలయంలో గురువారం టీడీపీ, జనసేన పార్టీల ఆత్మీయ సమన్వయ సమావేశం జనసేన నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఇరుపార్టీల ఇంఛార్జ్ లు బడేటి చంటి, రెడ్డి అప్పలనాయుడు, పార్టీల నాయకులు పలు అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు. సమన్వయంతో ముందుకు సాగి, రానున్న ఎన్నికల్లో వైసీపీ అభ్యర్ధికి డిపాజిట్లు కూడా రానివిధంగా కూటమి జెండాను ఎగురవేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు వారు సూచించారు. అనంతరం బడేటి చంటి మాట్లాడుతూ ఉమ్మడి కార్యాచరణ ప్రణాళికతో ఒకే వేదిక నుంచి ప్రజలను చైతన్యం పరచడంతో పాటు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారన్నారు. ఆ విధంగానే జనవరి 5వ తేదీ తర్వాత ఇరు పార్టీలు కలసి ప్రజల వద్దకు వెళ్ళి రాక్షస పాలనలో వారికి జరిగిన అన్యాయాలను వివరించి, ఈ ప్రభుత్వ పతనానికి శ్రీకారం చుడతామని స్పష్టం చేశారు. ఏలూరు నియోజకవర్గంలో టీడీపీ, జనసేన కూటమి జెండా ఎగురవేయడమే ఉమ్మడి పార్టీల ఏకైక అజెండా అని పేర్కొన్నారు. సీఎం జగన్ అభ్యర్ధులను మారుస్తున్నారని, అయితే మార్చవలసింది సీఎంనేనని ప్రజలు ముక్తకంఠంతో నినదిస్తున్నారన్నారు. ఇరుపార్టీల నాయకులు, కార్యకర్తల్లో ఎటువంటి విబేధాలు లేవని, చిన్న చిన్న మనస్పర్ధలు ఉన్నా అవన్నీ సర్దుకుపోతాయని చెప్పారు. ఇరు పార్టీల కార్యకర్తలకు ఈ విషయమై స్పష్టమైన వివరణ ఇవ్వడం జరిగిందని, ఎవరికి టిక్కెట్ ఇచ్చినా గెలుపే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ క్రిమినల్స్ జగన్ రెడ్డి, అతని గ్యాంగ్ జైలుకు వెళ్ళే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరించారు. కుట్రపూరితమైన ఆలోచనలతో వైసీపీ గ్యాంగ్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని టీడీపీ, జనసేన కార్యకర్తలందరూ తిప్పికొట్టి తగిన బుద్ధి చెప్పాలన్నారు. దుర్మార్గమైన, అరాచక పాలన చేస్తున్న వైసీపీ పార్టీ మొత్తాన్ని గంగా నదిలో కలిపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. టీడీపీ, జనసేన మైత్రిబంధం పటిష్టంగా ఉందని, ఇరుపార్టీలోని నాయకులు, కార్యకర్తల్లో ఎటువంటి విబేధాలు లేవని పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీడీపీ సీనియర్ నాయకులు మరడాని రంగారావు, పాలి ప్రసాద్, ఉప్పాల జగదీష్ బాబు, జనసేన నాయకులు శిరిపల్లి ప్రసాద్, బివి రాఘవయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.




వార్త

విలేకరులు కావలెను

వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఏలూరు జిల్లా...

ఏలూరు అర్బన్, ఏలూరు ఎడ్యుకేషన్, పెదవేగి, దెందులూరు, పెదపాడు, చింతలపూడి, ఉంగుటూరు, భీమడోలు, ద్వారకా తిరుమల రూరల్, నూజివీడు అర్బన్, కలిదిండి, బుట్టాయగూడెం.

పశ్చిమ గోదావరి జిల్లా...

భీమవరం అర్బన్, భీమవరం క్రైం, తాడేపల్లిగూడెం అర్బన్, తాడేపల్లిగూడెం రూరల్, పెంటపాడు, తణుకు, ఇరగవరం, పెనుగొండ, ఆచంట, యలమంచిలి, వీరవాసరం, ఆకివీడు

ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించవలెను.
వార్త ప్రధాన కార్యాలయం, తాడేపల్లిగూడెం, జువ్వలపాలెం, పెంటపాడు మండలం
ఫోన్: 94403 74577


# విద్యార్థులు కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలి

అత్తిలి – డిసెంబర్ 28( ప్రభాత వార్త ):ప్రతి విద్యార్థి కాలాన్ని సద్వినియోగం చేసుకుని ప్రణాళికా బద్ధంగా చదవాలని సైకాలజిస్ట్ శ్రీనివాసరావు అన్నారు . పైడిపర్రు ఉన్నత పాఠశాలలో మెంటల్ హెల్త్ కార్యక్రమం క్రింద 10 వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు . ఇప్పటినుండి ప్రణాళికా బద్ధంగా చదివితే 10 కి 10 పాయింట్లు సాధించ వచ్చన్నారు .ప్రధానోపాధ్యాయుడు ఎం . ఏడుకొండలు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యానికి అనుగుణంగా చదవాలన్నారు. .ఉపాధ్యాయులు ఎం . యేసుకృప మూర్తి తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీల పోస్ట్ కార్డుల ఉద్యమం



అత్తిలి – డిసెంబర్ 28( ప్రభాత వార్త ): తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అత్తిలి లో అంగన్వాడీల సమ్మె 17 వ రోజుకు చేరింది . ఈ సందర్భంగా అంగన్వాడీ కార్తకర్తలు ముఖ్యమంత్రి కి పోస్ట్ కార్డుల ఉద్యమాన్ని నిర్వహించారు. జనసేన నాయకులు వి మంగన్న , కె . ప్రభు కె . గీతా పి. సాయి తదితరులు మద్దతు తెలిపారు. కౌలు రైతు సంఘం నాయకులు కేతా గోపాలన్ , సీఐటీయూ నాయకులు ధర్మేంద్ర ,, అంగన్వాడీ కార్యకర్తలు పి. మాధవి ఎస్. దీపికా రాణి మంజూష జి .విజయవాణి తదితరులు పాల్గొన్నారు.

# అంగనవాడిల హామీలను నెరవేర్చండి - లిబరేషన్ జిల్లా కార్యదర్శి పుల్లారావు



చాట్రాయి, డిసెంబర్ 28, ప్రభాతవార్త : గత 17 రోజులుగా తమ న్యాయమైన డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ ఏలూరు జిల్లా కార్యదర్శి దుర్గం పుల్లారావుడిమాండ్ చేశారు. చాట్రాయిలో ధర్నా నిర్వహిస్తున్న అంగనవాడి వర్కర్లకు మద్దతు ప్రకటించిన ఆయన మాట్లాడుతూ న్యాయమైన కోర్కెల కోసం శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్వాడీ లను దౌర్జన్య పూరితంగా నడిరోడ్డుపై ఈడ్చుకుంటూ అరెస్టు చేయడం అమానుషమని విమర్శించారు.ప్రతిపక్ష నేతగా ఆనాడు జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడిగితే అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటు అన్నారు. గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, ఇప్పటికైనా అంగన్వాడీల వేతనాల పెంపు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ మరిబందం లోకల్ కమిటీ సభ్యులు హెచ్ రాజేంద్రప్రసాద్, నందిపాము ఏసు, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన బివి రావుతో మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్ భేటీ



కైకలూరు డిసెంబర్ 28 (ప్రభాతవార్త) కైకలూరు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త సీపీ బీవీ రావుతో ఆచంట మాజీ ఎమ్మెల్యే దిగుపాటి రాజగోపాల్ గురువారం కైకలూరు జనసేన పార్టీ కార్యాలయం నందు భేటీ అయ్యారు. కైకలూరు నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితుల పై చర్చించి వచ్చే ఎన్నికల్లో బివి రావుతో కలిసి జనసేన పార్టీ గెలుపు కోసం కృషిచేసినట్లు భేటీలో పేర్కొన్నారు.

# బాలోత్సవమును జయప్రదం చేయండి.. బాలోత్సవ నిర్వాహణ కమిటీ



భీమవరం డిసెంబర్ 28 ప్రభాతవార్త : పట్టణంలో ప్రప్రథమంగా రెండు రోజులపాటు నిర్వహిస్తున్న భీమవరం బాలోత్సవమును ఉపాధ్యాయులు ,మేధావులు సాహితివేత్తలు, విద్యావేత్తలు కళాకారులు ,ఎన్జీవోలు జయప్రదం చేయాలని భీమవరం బాలోత్సవ కమిటీ అధ్యక్షులు ఇందుకూరి ప్రసాదరాజు కోరారు గురవారం UTF కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సందర్భంగా ఆయన మాట్లాడారు ఈనెల30, 31 వ తేదీల్లో చింతలపాటి బాపిరాజు స్మారక ఉన్నత పాఠశాలలో నిర్వహించబోయే బాలోత్సవం కన్నుల పండుగ నిర్వహిస్తామని నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని గుర్తించి బాలోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. పిల్లల్లో సాహిత్యం ,కళల పట్ల అవగాహన, ఆసక్తి ,నైపుణ్యాన్ని సృజనాత్మకతను తీసుకురావడానికి, ప్రోత్సాహించినడానికి భీమవరం పట్నంలోని ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్స్ విద్యార్థులతో పాటు చుట్టుపక్కల ఆరు మండలాల పరిధిలోని విద్యార్థులతో బాలోత్సవం నిర్వహిస్తున్నామన్నారు.

# కోడిగుడెం మహాలక్ష్మి అమ్మవారి గుడి లో ఘనంగా పవిత్ర అక్షంతలు




ద్వారకా తిరుమల ప్రభాతవార్త : మండలంలోని కోడెగూడెం గ్రామం శివారులో ఉన్న శ్రీ మహాలక్ష్మి సమేత శక్తిపీఠములో ఆలయంలో గురువారం ఉదయం 8:30 గంటలకు దివ్య ముహూర్తంలో ద్వారకాతిరుమల మండలానికి సరిపడా అక్షింతలను వేద పండితుల ఆశీర్వచనముతో దంపతులతో కల్పించి మండలంలోని గ్రామాలన్నిటికీ, పంపించు మహత్తర కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అలాగే ప్రతి గ్రామం నుంచి వచ్చిన హిందూ బంధువులందరూ భయ భక్తులతో అత్యంత అద్భుతంగా అక్షింతల పంపిణీ కార్యక్రమం, ను గ్రామోత్సవం నిర్వహించి తదుపరి అక్షంతలు గ్రామ గ్రామానికి పంపించు ఈ కార్యక్రమం ను ఘనంగా జరిపించియున్నారు.

# మిథున్‌రెడ్డిని కలవనున్న ప్రజాప్రతినిధులు

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజాను తిరిగి చింతలపూడి నియోజకవర్గం నుంచి వైసీపీ పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి అనుమతించాలని కోరుతూ ఏలూరు జిల్లా వైసీపీ కోఆర్డినేటర్, ఎం.పీ మిథున్‌రెడ్డి శుక్రవారం నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి పలువురు సర్పంచ్‌లు, ఎమ్పీటీసీలు, కోఆప్షన్ మెంబర్లు, మండలాలు, పట్టణాల వైసీపీ అధ్యక్షులు, నాయకులు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు కలవనున్నారని గురువారం రాత్రి ప్రభాతవార్తకు అందిన సమాచారం. ఇదిలా ఉండగా ప్రస్తుతం మండలంలో జరుగుతున్న ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మధ్య ఏర్పడిన వివరాలపై రహస్య సమావేశం ఒక ప్రాంతంలో జరిగిందని ప్రభాతవార్తకు అందిన సమాచారం బట్టి తెలుస్తోంది. ఏ నాయకుడు ప్రజాప్రిపిధి ఈ విషయాలపై వివరాలు తెలియపర్చడానికి సానుకూలంగా లేకపోవడం విశేషం.

# చిన్న వెంకన్న హుండి లెక్కింపు



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : ద్వారకాధీశుని హుండీ లెక్కింపు ప్రమోద కళ్యాణం మండప ఆవరణలో గురువారం ఉదయం అత్యంత భద్రతా వలయంలో 21 రోజులకు గాను హుండీ లెక్కించగా శ్రీవారికి నగదు రూపేణా రూ 2.50.79.543/– లు అలాగే భక్తులు చే సమర్పించిన కానుకల రూపేనా బంగారం 338 గ్రాములు వెండి 7.906 గ్రాములు పాత 2000 రూ నోట్లు(16) 500 రూ నోట్లు (41)1000 (43) రూ నోట్లు అలాగే విదేశీ కరెన్సీ నోట్లు లభించినట్లు. ఆలయ ఈవో వేంద్ర త్రినాధరావు తెలిపారు. హుండీ లెక్కింపులో దేవస్థానం సిబ్బంది మరియు శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి - టిడిపి నేత పెనుమత్స వెంకట్



కైకలూరు డిసెంబర్ 28 (ప్రభాతవార్త): ప్రభుత్వం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ కు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని టిడిపి నాయకులు పెనుమత్స వెంకటేశ్వరరాజు (వెంకట్) డిమాండ్ చేశారు. నియోజకవర్గ కేంద్రమైన కైకలూరు పట్టణంలోని తాలూకా సెంటర్ వద్ద గత 17 రోజులుగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ చేస్తున్న నిరసన దీక్షకు గురువారం టిడిపి నేతలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని, సీఎం జగన్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. అంగన్వాడి వర్కర్స్ ని ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు పెన్మేత్స త్రినాథ్ రాజు, నారగాని నాగేశ్వరరావు(కొండా),వీరమల్లు నరసింహారావు,వీరాబత్తిన సుధ,పళ్ళెం ఏడుకొండలు, పట్టణ టిడిపి ఉపాధ్యక్షులు పడమట వాసు తదితరులు పాల్గొన్నారు.

# దేశాన్ని అభివృద్ధిపర్చింది కాంగ్రెస్ పార్టీయే...!



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, దేశంలో ప్రాజెక్టులను నిర్మించింది, పారిశ్రామికంగా, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి ప్రపంచ దేశాల్లో ఉన్నతంగా తీర్చిదిద్దింది కాంగ్రెస్ పార్టీ అని ఏపీ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి గుర్నాథరావు అన్నారు. జంగారెడ్డిగూడెం పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో గురువారం జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం జంగారెడ్డిగూడెంలో జెట్టి గుర్నాథరావు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు గుర్నాథరావు పాల్గొని కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ముప్పిడి శ్రీనివాసరావు, మద్దాల ప్రసాద్, బొరుసు ప్రసాద్, షేక్ హీరా హకీమ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రగళ్ళపాటి కాశి, కార్యదర్శి వీరవల్లి సోమేశ్వరరావు, పిండి రాము, వసంతాటి మంగరాజు, లంకలపల్లి శ్రీను, జీడిగంటి రామారావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌ఎంఆర్ జిల్లా అధ్యక్షుడిగా చిన్ని రామసత్యనారాయణ



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలో హ్యూమన్ రైట్స్ మిషన్ ఏలూరు జిల్లా అధ్యక్షుడిగా స్థానిక ప్రముఖులు చిన్ని రామసత్యనారాయణ (సీహెచ్‌ఆర్) నూతనంగా ఎన్నికయ్యారు. అదే విధంగా విమెన్ పోర్టు విభాగాన్ని రాష్ట్ర అధ్యక్షురాలిగా గంగిరెడ్డి మేఘలాదేవి ఎన్నికయ్యారు. వీరిలోని స్థానిక సీజేఆర్ టౌన్ హాలులో గురువారం మండల అధ్యక్షుడు హనుమంతరావు, కార్యదర్శి సత్యనారాయణ, మండల మహిళా పోర్టు ప్రెసిడెంట్ దాట్ల అన్నపూర్ణాదేవిల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన గంగిరెడ్ల మేఘలాదేవి, చిన్ని రామసత్యనారాయణ (సీహెచ్‌ఆర్)లను సన్మానిస్తూ అభినందన సభ జరిగింది. ముఖ్యఅతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌కే.బాజీ, ఉపాధ్యక్షుడు ఎస్‌వీవీ.కోటేశ్వరరావు (బాబి), రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.జయరాజు, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎల్‌ఆర్.కృష్ణబాబు, రాష్ట్ర కోశాధికారి ఎస్.కోటేశ్వరరావు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు తీసుకొన్న రాష్ట్ర, జిల్లా అధ్యక్షులును, నూతనంగా చేరిన సభ్యులకు దిశా నిర్దేశం చేస్తూ హెచ్‌ఆర్‌ఎం విధి విధానాలను వివరిస్తూ అమూల్యమైన సందేశాలిచ్చారు. నూతన కార్యవర్గాన్ని దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం స్టేట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎల్‌ఆర్.కృష్ణబాబును రాష్ట్ర, జిల్లా నూతన కార్యవర్గం చిరు సన్మానం చేశారు.

# పొగాకు తోట పరిశీలనలో క్షేత్ర మిత్ర బృందం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఇటీవల వచ్చిన మిచాంగ్ సైక్లోన్ వల్ల దెబ్బతిన్న వర్జీనియా పొగాకు తోటలను గురువారం టుబాకో బోర్డు 1, 2 వేలం కేంద్రాల పరిధిలోని బుట్టాయగూడెం, మర్రిగూడెం, సూరపవారిగూడెం, రెడ్డిగణపవరం, వేగవరం, చల్లావారిగూడెం, జీలుగుమిల్లి గ్రామాల్లో టుబాకో బోర్డు అధికారులు, సీటీఆర్‌ఐ శాస్త్రవేత్తలు, వివిధ కంపెనీల ప్రతినిధులు కలిసి క్షేత్ర మిత్రబృందంగా ఏర్పడి రైతులకు సైక్లోన్ వల్ల పొగాకు పంటకు కావలసిన సూచనలను అందించారు. కాండం కుళ్ళి తెలుగు సోకి చనిపోయే పరిస్థితిలో ఉన్నఉ పొగాకు మొక్కలు కోలుకునే అవకాశం లేదని తెలిపారు. సీటీఆర్‌ఐ శాస్త్రవేత్త డాక్టర్ వై.సుబ్బయ్య, టుబాకో బోర్డు ప్రాంతీయ అధికారి ఎం.ఆదిశేషయ్య, పీఎస్‌ఎస్‌హెచ్ కంపెనీ చీఫ్ మేనేజర్ జె.రఘు రైతులకు సస్యరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. టుబాకో బోర్డు రెండు వేలం కేంద్రాల నిర్వహణాధికారులు బి.శ్రీహరి, జె.సురేంద్ర, ఐటీసీ ప్రతినిధి ఎం.చారువాకా, జీపీఐ ప్రతినిధి కళ్యాణ్ పవన్, క్షేత్ర అధికారి ఎకే.దాసు, పలువురు పొగాకు రైతులు పాల్గొన్నారు.

# పుష్ప యాగ మహోత్సవం

అత్తిలి – డిసెంబర్ 28( ప్రభాత వార్త ): అత్తిలి మండలం ఆరవల్లి లో గల సీతారామచంద్ర స్వాములవారి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా పుష్ప యాగ మహోత్సవాన్ని నిర్వహించారు. వాడపల్లి శశికాంతాచార్యులు ఆధ్వర్యంలో శ్రీనివాసుల మారుతీ కుమార్ పర్యవేక్షణలో పుష్ప యాగాన్ని నిర్వహించారు. అనంతరం శంఖు చక్ర దీపార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు .


## పుష్ప యాగ మహోత్సవం

అత్తిలి – డిసెంబర్ 28( ప్రభాత వార్త ): అత్తిలి మండలం ఆరవల్లి లో గల సీతారామచంద్ర స్వాములవారి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా పుష్ప యాగ మహోత్సవాన్ని నిర్వహించారు. వాడపల్లి శశికాంతాచార్యులు ఆధ్వర్యంలో శ్రీనివాసుల మారుతీ కుమార్ పర్యవేక్షణలో పుష్ప యాగాన్ని నిర్వహించారు. అనంతరం శంఖు చక్ర దీపార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు

## శ్రీ మావుళ్ళమ్మను దర్శించుకున్న సీఐనాగమోహన్ రెడ్డి



పెనుమంట్ర, డిసెంబర్-28, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరులో కొలువై ఉన్న శ్రీ మావుళ్ళమ్మ ఆలయాన్ని రొబ్బి భాస్కరరావు మిత్రుడు అయిన రాజమండ్రి రూరల్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కోనాల నాగమోహన్ రెడ్డి గురువారం దర్శించుకున్నారు. నాగ మోహన్ రెడ్డి భీమవరం ముఖ్యమంత్రి బందోబస్తుకు వెళుతూ మార్గమధ్యలో దేవాంగులు పేటలో వేంచేసియున్న శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. వారిని దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు అల్లాడు కుమారస్వామి స్వాగతం పలికి సాలువతో సత్కరించుకున్నారు. అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని శ్రీ గౌరీ శంకర దేవాంగ సంక్షేమ సంఘం కార్యవర్గం మరియు అమ్మవారి ఉత్సాహ కమిటీ కోరింది.

## ప్రజలకు సుపరిపాలన అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీది..
### నియోజకవర్గ ఇన్చార్జ్ గోపాల్ కృష్ణంరాజు పిలుపు.



ఉండి. డిసెంబర్28. ప్రభాతవార్త : దేశ ప్రజలకు సుపరిపాలన అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని కాంగ్రెస్ పార్టీ ఉండి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎం.పీ.పీ. వేగేశ్న వెంకట గోపాల కృష్ణంరాజు, అంకెం సీతారాం అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ఉండి పెద్ద వంతెన సెంటర్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఇందిరాగాంధీ ,రాజీవ్ గాంధీ, విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకట గోపాలకృష్ణరాజు సీతారాం మాట్లాడుతూ కాంగ్రెస్ సుదీర్ఘమైన చరిత్ర గల పార్టీ అన్నారు. దేశ ప్రజలకు సుపరిపాలన అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దే అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాయని గుర్తు చేశారు. రాహుల్ గాంధీ జో డోయాత్రతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం వచ్చిందని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఇప్పటికే కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. మండల అధ్యక్షులు కో రాడ కొండలరావు, ఆదిశేషు, కేశవరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో కూడా కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్లో కూడా మెజార్టీ సీట్లు గెలుచుకొని అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విభజన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజలకు విశ్వాసం ఉందని వెల్లడించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడుల పని చేయాలని పిలుపునిచ్చారు. గిడుగు రుద్రరాజు నాయకత్వంలో కాంగ్రెస్ అధికారం చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల శ్రీనివాసరావు సోము నాగ కేశవ బాబు, కాళ్ళ మండల అధ్యక్షులు కొల్లి సత్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ లో నిరాశ్రయులైన కుటుంబాల్ని ఆదుకుంటాం : ఎమ్మెల్యే నిమ్మల



పాలకొల్లు(పోడూరు), డిసెంబర్ 28, ప్రభాత వార్త : అధికారంలోకిరాబోయే మన ప్రజా ప్రభుత్వంలో తుఫాన్లో ఇళ్ళు ధ్వంసమై నిరాశలైన కుటుంబాలను ఆదుకుంటామని పాల్గొన్న ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు తెలిపారు.పాలకొల్లు మండలం తిల్లపూడి గ్రామం లో ఇటీవల తుఫాను ప్రభావం పెను హరికేన్ తో ఇల్లు ధ్వంసమై నిరాశ్రయులైన కుటుంబానికి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు కామిశెట్టి అయ్యప్ప నాయుడు అందించిన రూ. 25వేలు ఆర్థిక సహాయాన్ని ఆయన చేతుల అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు దాత అయ్యప్ప నాయుడు ను అభినందించారు. తుఫాన్ లో నిరాశ్రయులైన కుటుంబాలను ఆదుకునేందుకు రూ 50వేలు ఇస్తామని ప్రభుత్వం చెప్పిన ఈ కుటుంబానికి రూ 3వేలు ప్రభుత్వ సాయం వస్తాయని అధికారులు చెప్పారన్నారు. జగన్ ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది ఒకటి అని అన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకునే మానవత్వం లేని ముఖ్యమంత్రి జగన్ కు అధికారంలో ఉండే అర్హత లేదని ఎమ్మెల్యే నిర్మల అన్నారు.ఆపదలో కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునే సేవాగుణం టిడిపి నాయకుల్లోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇంటి శ్రీరాములు, పెచ్చెట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి ఉత్తరాల ద్వారా తమ డిమాండ్ల ను తెలియజేసిన అంగన్వాడీలు



నిడదవోలు డిసెంబర్ 28 : (ప్రభాతవార్త) : అంగన్వాడీ వర్కర్స్ సమ్మె 17వ రోజుకీ చేరుకున్న సందర్భంగా రాష్ట్ర సంఘం పిలుపు మేరకు అంగన్వాడీ పెరవలి ప్రాజెక్ట్ అంగన్వాడీ వర్కర్స్. హెల్పర్స్. నిడదవోలు. ఉండ్రాజవరం పెరవలి మండలాల సమ్మె శిబిరాలు నుండి ముఖ్యమంత్రికి. ఉత్తరాలు ద్వారా డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలని. ఉత్తరాలు పోస్టు బాక్స్ లో వేశారు. ఈ సందర్భంగా పెరవలి ప్రాజెక్ట్ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు జువ్వలరాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే సమ్మె పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు.అంగన్వాడీ వర్కర్స్. మినీ వర్కర్స్ హెల్పర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని. కనీస వేతనాలు 26వేలు ఇవ్వాలి ఈ లోపు తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు పెంచి ఇస్తామన్న మీ హామీని నిలబెట్టుకోవాలని సుప్రీం కోర్టు తీర్పు గ్రాట్యుటీ అమలు చేయాలని ఈ డిమాండ్స్ పోస్టు కార్డు మీద రాసి సీఎం కు పంపించారు . ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు కె సూర్యా కాంతం. మేరీ విక్టోరియా గంటా మాధవి ధనలక్ష్మీ. కృష్ణ వేణి నాగవేణి కె లక్ష్మీ కుమారి ఎస్ రంగనాయకమ్మా. ఎం జానకి కే ఎస్ ఎన్ ప్రసన్న కుమారి తది తరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివని : మేయర్ నూర్జహాన్



ప్రభాతవార్త-ఏలూరు : పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు మరువలేనివని ఏలూరు నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో పనిచేస్తున్న పర్మినెంట్ పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ కార్మికులు మరియు క్లాస్ 4 ఉద్యోగులకు మేయర్ చాంబర్లో గురువారం నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు చేతుల మీదుగా యూనిఫాం అందజేశారు. పబ్లిక్ హెల్త్,క్లాస్ 4 ఉద్యోగులు 286 మంది ఉన్నారన్నారు. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా మహిళా కార్మికులకు మూడు చీరలు 3 జాకెట్లు, మగవారికి 2 జతలకు సరిపడా క్లాత్ అలాగే అందరికీ రెండు జతల చెప్పులు, 3 టవల్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. కరోనా వంటి సమయంలో కూడా ప్రాణాలకు సహితం పణంగా పెట్టి ఎంతో సేవలందించారన్నారు. మీరు చేస్తున్న సేవలను ఎప్పటికీ మరువమని మేయర్ నూర్జహాన్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూక పేయి సుధీర్ బాబు, కార్పొరేటర్లు జజ్జవరపు విజయనిర్మల, సబ్బన శ్రీనివాసరావు, కల్వకొల్లు సాంబ, బత్తిన విజయ్ కుమార్, కో-ఆప్షన్స్ సభ్యులు నీత జైన్ విజయ్ కుమార్, ఎంహెచ్ఓ డాక్టర్ మాలతి, సెక్రటరీ ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ప్రభ వతి అనే మహిళకు ప్రతి నెల 2000 రూపాయలు 10000 వేల రూపాయలు ఆర్థిక సహాయం



చింతలపూడి ప్రభాత వార్త డిసెంబర్ 28 :కంటి క్యాన్సర్ తో బాధ పడుతున్న పొన్నాడ ప్రభావతికి రూ. 10,000 ఆర్థిక సహాయం చేసి తన మానవతా దృక్పథాన్ని మరోసారి చాటి చెప్పిన టీడీపీ నాయకులు సొంగ రోషన్ కుమార్ చింతలపూడి మండలంలోని మోహిద్దీన్ కాలనీ లోని కంటి క్యాన్సర్ తో బాధపడుతున్న విషయం సొంగ రోషన్ కుమార్ గారి దృష్టికి తెలియజేసిన వెంటనే ఆయన స్పందించి రూ. 10,000 టీడీపీ, జనసేన నాయకులు చేతులమీదుగా ఇవ్వడం జరిగింది.ఈమెకు ప్రభుత్వం పెన్షన్ సౌకర్యం కూడా కల్పించలేదని ఆ పరిస్థితిని నాయకులు రోషన్ కుమార్ గారి దృష్టికి తేవడంతో ఆయన మరల స్పందించి సహృదయంతో టీడీపీ జనసేన ప్రభుత్వం వచ్చేవరకు ప్రతి నెల 2000 /- రూపాయలు ఇస్తానని నాయకులుకు, ప్రభావతి కుటుంబ సభ్యులకు చెప్పడం జరిగింది మరియు రాజకీయాలకి అతీతంగా వెంటనే ప్రభావతి గారి స్థితిని అర్థం చేసుకొని వారికి పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. ఈ కుటుంబానికి ఇంతటి సహాయం చేసిన రోషన్ కుమార్ గారికి ఆ కుటుంబం తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే గాక గతములో వరదలు , కోవిడ్ వచ్చినప్పుడు మా వీధిలలో నివాసం ఉంటున్న మాకు వంట చేసుకోవడానికి వీలులేని పరిస్థితిలో నిత్యవసర సరుకులు కిట్లు ఇచ్చి, మీ టీం ద్వారా మీరు అందించిన సహాయం ఇప్పటికీ మర్చిపోలేము అని, మీకు మంచి జరగాలని గ్రామస్తులు తెలియజేశారు. కార్యక్రమంలో టీడీపీ - జనసేన నాయకులు పక్కాల వెంకటేశ్వర్లు,కొండ్రు దేవా, బోడా నాగభూషణం, తూము విజయ్ కుమార్, పొదిల రాయప్ప, వరిగంజి రజనీబాబు మరియు మహిళలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలి :శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్రాజు, విప్ గ్రంధి, కలెక్టర్ ప్రశాంతి.



భీమవరం డిసెంబరు 28 ప్రభాతవార్త ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పగడ్బందీగా నిర్వహించి, విజయ వంతంచేయాలని జిల్లా యంత్రాంగాన్ని శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషన్ రాజు కోరారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి భీమవరం బహిరంగ సభలో పాల్గొని విద్యార్థులకు విద్యా దీవెన నిధులను విడుదల చేయనున్నారు. గురువారం ఈ సందర్భంగా హెలిప్యాడ్, సభావేదిక ప్రాంతాలను రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి డా.కారుమూరి వెంకట నాగేశ్వరావు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, నరసాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాద రాజు, రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యులు గ్రంధి శ్రీనివాస్, జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ మరియు ఎమ్మెల్సీ తలశిల రఘురాం, శాసన మండలి సభ్యులు కవురు శ్రీనివాస్, జిల్లా ఎస్పీ యు.రవి ప్రకాష్, జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి తో కలసి శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు పరిశీలించి అధికారులకు తగు సూచనలు జారీ చేశారు.

## ఘనంగా జిల్లా కలెక్టర్ ప్రశాంతి పుట్టినరోజు వేడుక.
### శుభాకాంక్షలు తెలిపిన నేతలు, అధికారులు.



భీమవరం డిసెంబరు 28 ప్రభాతవార్త : పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరు జన్మదిన వేడుక సందర్భంగా గురువారం జిల్లా కలెక్టరు కార్యాలయం వశిష్ట వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్. రామ్ సుందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి బి శివన్నారాయణ రెడ్డి,ఆర్డీవోలు కె శ్రీనివాసులు రాజు, యం అచ్యుత అంబరీష్, కె చెన్నయ్య,జిల్లా వివిధ శాఖల అధికారుల సమక్షంలో జిల్లా కలెక్టరు శ్రీమతి పి. ప్రశాంతి చేత కేకును కట్ చేయించి, పూల పూల బోకేలు అందించి పుట్టినరోజు శుభాకాంక్షలను తెలియచేశారు.లి అనంతరం జిల్లా కలెక్టరు ఛాంబర్ నందు శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి డా. కారుమూరి వెంకట నాగేశ్వరావు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, నరసాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాద రాజు, రాష్ట్ర ప్రభుత్వ విఫ్, స్థానిక శాసన సభ్యులు గ్రంధి శ్రీనివాస్, శాసన మండలి సభ్యులు కవురు. శ్రీనివాస్, క్షత్రియ కార్పోరేషన్ చైర్మన్ పాతపాటి. శ్రీనివాసరాజు,యంబిసి చైర్మన్ పెండ్ర.వీరన్న,డిసిసిబి చైర్మన్ పివియల్ నరసింహారాజు, పాలకొల్లు నియోజకవర్గం ఇన్చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు ( గోపి), నరసాపురం పురపాలక సంఘం చైర్పర్సన్ బర్రి శ్రీ వెంకట రమణ, తదితరులు కలిసి పూల బోకెలు అందించి జిల్లా కలెక్టరుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## చింతలపూడి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 138వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.



చింతలపూడి ప్రభాతవార్త డిసెంబర్ 28: లపూడి మండలం చింతలపూడి లో కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో 138వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా చింతలపూడి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విస్సంపల్లి సుందర రావు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించుకోవడం జరిగింది అలాగే ఆంధ్రప్రదేశ్ లో కూడా కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి ప్రతి ఒకరు సైనికుల పని చేయాలని అన్నారు కేంద్ర కాంగ్రెస్ పార్టీ వర్గాలు ఆంధ్రప్రదేశ్లో షర్మిల నియమించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ గెలుపులకు ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకుని ఇంటింటికి వెళ్లి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలను ఆంధ్రప్రదేశ్లో కూడా ప్రభుత్వం వస్తే అమలు చేస్తామని అన్నారు అనంతరంస్వీట్లు పంపిణీ చేశారు అనంతరం చింతలపూడి మున్సిపల్ కార్మికులు చేస్తున్న ధర్నాకు మద్దతు పలికారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొనకళ్ళ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకు ప్రసాద్ చింతలపూడి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సంధిపం సుందరం చింతలపూడి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు ఆలియా చింతలపూడి మండల కార్యదర్శి పింగుల సుబ్బారావు పాల్గొన్నారు

## స్వచ్ఛమైన ఓటరు జాబితా రూపకల్పనలో బిఎల్ఓలదే ప్రధాన పాత్ర : కలెక్టర్




ప్రభాతవార్త-ఏలూరు : తప్పులులేని శుద్ధమైన ఓటరు జాబితా రూపకల్పనకు బిఎల్ఓలు పకడ్బందీగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ బిఎల్ఓలు, సూపర్ వైజర్ల సమీక్షా సమావేశంలో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనలో బిఎల్ఓల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా బిఎల్ఓల బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. నూరుశాతం దోషరహిత ఓటర్ల జాబితా రూపొందించడమే మనముందన్న లక్ష్యమన్నారు. ఏ చిన్న పొరపాటు జరిగినా ఎన్నికల కమీషన్ తీసుకొనే చర్యలకు బాధ్యులమవుతామన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించి వరిశీలనా కార్యక్రమం గడువు పొడిగించినందున బిఎల్ఓలు మరింత శ్రద్ధగా పరిశీలన చేయాలన్నారు. డిశంబరు 26 వరకు వున్న గడువును జనవరి 12వ తేదీ వరకు పొడిగించడం జరిగిందన్నారు. తుది ఓటర్ల జాబితా విడుదల తేదిని జనవరి 5కి బదులుగా జనవరి 22న ఓటర్ల తుదిజాబితా ప్రచురణ ఉంటుందన్నారు. డూప్లికేట్ అయిన, మరణించిన శాశ్వత వలస వెళ్లిన, ఒకే డోర్ నెంబరులో 10 మందికన్నా ఎక్కువ ఓటరులు ఉన్నా ఇటువంటి అంశాలను బాధ్యతగా పరిశీలించాలన్నారు. జంకు క్యారెక్టర్స్, అనామలోస్ వంటివి లేకుండా చూడాలన్నారు. అర్హత ఉన్న ప్రతిఒక్కరికి ఓటుహక్కు కల్పించాలన్నారు. ఓటర్ల జాబితాలో మార్పులు, సవరణలు, తొలగింపు కొరకు అందిన ధరఖాస్తులను క్షుణంగా పరిశీలించాలన్నారు. విద్యార్థుల్లో ఎన్నికల హక్కులపై అవగాహన కల్పించడానికి, నమోదు, ఓటింగ్ యొక్క ఎన్నికల ప్రక్రియతో పరిచయం చేయడానికి ఎలక్టోరల్ లిటరసి క్లబ్ ల ఏర్పాటుపై దృష్టిపెట్టాలన్నారు. జండర్, ఇపి రేషియో ఓటింగ్ శాతం పెంపుపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వృద్ధాప్యంలోవున్న సీనియర్ సిటిజన్ల ఇంటి దగ్గరకు వెళ్లి ఓటుతీసుకునే అవకాశాన్ని ఎన్నికల కమీషన్ కల్పిస్తున్నదన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలో ఇతర నియోజకవర్గాలకన్నా తక్కువగా ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 67 శాతం మాత్రమే పోలింగ్ నమోదైయిందన్నారు. ఈ దృష్ట్యా రానున్న ఎన్నికల్లో కనీసం 80 శాతం పోలింగ్ జరిగేలా ఓటర్లలో అవగాహన కల్పించాలన్నారు. ఏ ప్రాంతంనుంచి తక్కువ మంది ఓటింగ్ లో పాల్గొన్నారో గుర్తించి ఓటర్లలో ఎన్నికల భాగస్వామ్య సంస్కృతిని బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఓటింగ్ యంత్రాల పనితీరుపై డెమో నిర్వహించారు. సమావేశంలో 65 ,ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ ఈఆర్ఓ, జెడ్పి సిఇఓ కెఎస్ఎస్.సుబ్బారావు, అధనపు ఈఆర్ఓలు, నగరపాలక సంస్థ కమీషనరు ఎస్.వెంకటకృష్ణ, ఏలూరు తహశీల్దారు బి.సోమశేఖర్, ఏఇఆర్ఓ ఎల్.విద్యాసాగర్, ఎంపిడిఓ ప్రణవి,తదితరులు పాల్గొన్నారు.

## మావుళ్ళమ్మ అమ్మవారి మూలవిరాట్ పునః దర్శనం ప్రారంభం..



భీమవరం డిసెంబర్ 28 ప్రభాతవార్త : మావుళ్ళమ్మ అమ్మవారికి వార్షికోత్సవంలో భాగంగా రంగుల అలంకరణ, నిర్వహణ పనులు పూర్తి చేసి గురువారం నుండి భక్తులకు మూల విరాట్ పునర్దర్శనాన్ని ప్రారంభించారు. ఉదయం 11 గంటలకు కలాన్యాసం, గోవు దర్శనం అనంతరం పునర్దర్శనం ప్రారంభం కాగా, రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ పివిఎల్ నరసింహరాజులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయానికి వచ్చిన వీరికి ఆలయ మర్యాదలతో అధికారులు స్వాగతం పలికారు.

## చిన్నారుల్లో సృజనాత్మక పెంపొందించేందుకు హేలాపురి బాలోత్సవాలు దోహదం : కలెక్టర్

### -విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులను భాగస్వామ్యం చేయాలి



ప్రభాతవార్త-ఏలూరు : హేలాపురి బాలోత్సవాలు నిర్వహణ ద్వారా చిన్నారుల్లో ప్రతిభను వెలికితీయవచ్చని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం స్థానిక సిఆర్ రెడ్డి డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో హేలాపురి బాలోత్సవం- 4వ పిల్లల సంబరాల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం హేలాపురి బాలోత్సవ నిర్వహణ కమిటీ చైర్మన్ ఆలపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ విద్యతోపాటు చిన్నారులకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా భాగస్వాములు చేయడానికి వారిలో వున్న నైపుణ్యాన్ని వెలికితీయవచ్చని కలెక్టర్ తెలిపారు. హేలాపురి బాలోత్సవాలు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అయిన దివంగత షేక్ సాబ్జి ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం జరిగేదని దురదుష్టవశాత్తు ప్రమాదానికి గురై మరణించడం వారు మనమధ్యలో లేకపోవడం దురదృష్టకరమన్నారు. జిల్లాస్థాయిలో 7 మండలాలకు సంబంధించిన 137 స్కూల్స్ నుండి 7,500 మంది 69 అంశాల్లో పాల్గొనడం చాలా సంతోషదాయకమని అన్నారు. పెద్దల సమక్షంలో జరిగే కార్యక్రమాల నిర్వహణ కంటే చిన్నారుల కార్యక్రమాలు నిర్వహించడం కష్టసాధ్యమని కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, వివిధ సంస్థల ప్రతినిధులు, తల్లిదండ్రులు చాలా శ్రద్ధతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. ప్రతి తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల ప్రేమానురాగాలను పెంచుకోవాలని కనీసం వారితో గడపడానికి సమయం కేటాయించాలని అన్నారు. పిల్లల్లో ఎక్కువగా పౌష్టికాహార లోపిస్తుందని దీనికి ప్రధాన కారణాలు తినుబండారాలు, న్యూడిల్స్, బర్గర్లు, ఐస్ క్రీమ్స్ వంటివి అలవాటు చేయడమేనని వీటిని తగ్గించి మంచి పౌష్టికాహారం అందించేలాగా తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాప్రమాణాల మెరుగుకు నాడు-నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలను కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా అభివృద్ధి చేశారన్నారు. జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీల్లోను భాగస్వామ్యం చేయాలని పిల్లలను అన్నారు. తల్లిదండ్రులు బాలోత్సవాల కార్యక్రమానికి వారి పిల్లలను వివిధ కళారూపాల్లో శిక్షణనిచ్చి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయడం మంచి పరిణామని ఆమె అన్నారు. అనంతరం గెలుపొందిన చిన్నారులకు కలెక్టర్ వెంకటేష్, ఎస్పీ ప్రశాంతి చేతులమీదుగా మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ బాలోత్సవంలో జిల్లా కలెక్టర్ వారి చిన్నారులు అశ్రిత, రాష్మి, సహస్ర అన్విత, జిల్లా ఎస్పీ వారి చిన్నారులు హదస్సా, పాల్గొని ఆయా పోటీల్లో తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా వారికి కూడా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హేలాపురి బాలోత్సవ ఆర్గనైజింగ్ సెక్రటరీ జివి నరసింహారావు, డిఇఓ శ్యామ్ సుందర్, డిఆర్డిఏ పిడి డా. ఆర్. విజయరాజు, కమిటీ సభ్యులు, స్వచ్ఛంధ సంస్థలు, దాతలు, తల్లిదండ్రులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దు



నిడమర్రు, డిసెంబరు 28, ప్రభాతవార్త : కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దని తహసీల్దార్ సాయిరాజ్ అన్నారు. పాలకొల్లు రాధాకృష్ణ లయన్స్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో గురువారం మండలంలోని చానమిల్లి ఎంపీపీ పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సాయిరాజ్ మాట్లాడుతూ కంటిలో ఏ చిన్నపాటి సమస్య వచ్చినా వెంటనే వైద్యుడిని సంప్రదించి, చికిత్స పొందాలన్నారు. అనంతరం 102 మందికి కంటి పరీక్షలు చేశారు. వారిలో 48మందికి కళ్ళజోళ్ళు, మరో 30 మందికి ఆపరేషన్లు అవసరంగా గుర్తించి, ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు రావూరి నాగరాజు, జోన్ చైర్మన్ కే.సత్యనారాయణమూర్తి, లయన్స్ క్లబ్ సభ్యులు వి.నరేష్, కిలారి రవిబాబు, గిరి, ఫణి, విశారద, బి.గిరి, ఎ.వాసు, లియో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## నిడమర్రు స్టేషన్ను పరిశీలించిన ఎస్పీ



నిడమర్రు, డిసెంబరు 28, ప్రభాతవార్త : నిడమర్రు పోలీస్ స్టేషన్ను గురువారం జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి పరిశీలించారు. వార్షిక తనిఖీలో భాగంగా రికార్డులను పరిశీలించారు. తొలుత ఆమెకు నిడమర్రు ఎస్సై స్వాగతం పలికారు. అనంతరం స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## కొవ్వూరి మోహన్ రెడ్డికి అభినందనలు వెల్లువ



పెనుమంట్ర, డిసెంబర్-28, ప్రభాతవార్త: పెనుమంట్ర మండల వైసీపీ యూత్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన కొవ్వూరి మోహన్ రెడ్డిని గురువారం సాయంత్రం తన మిత్రుడు పెనుమంట్ర గ్రామ వైసీపీ అధ్యక్షుడు తేతలి సుధీర్ రెడ్డి కార్యాలయంలో అభిమానులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఇన్నాళ్లు పార్టీని నమ్ముతు కష్టపడిన%శీ%దుకు నా మిత్రుడుకు ఈ పదవి వరించడం చాలా ఆనందంగా ఉందన్నారు. యూత్ అధ్యక్షులు కొవ్వూరి మోహన రెడ్డి మాట్లాడుతూ వైసీపీ పార్టీ మరల అత్యధిక మెజారిటీతో గెలుపొందటనికి నా శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తమనంపూడి శ్రీనివాసరెడ్డి, సత్తి చిరంజీవి రెడ్డి, నలిమిల్లి రామిరెడ్డి, కొనాల గణేష్ రెడ్డి,పడల కృష్ణ రెడ్డి, కొవ్వూరి కనికి రెడ్డి, గణపతి రెడ్డి, తేతలి సుబ్రమణ్య రెడ్డి, ఆంజనేయ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## అహంకారపూరితంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం: అంగన్వాడీలు



పోడూరు, డిసెంబర్ 28, ప్రభాత వార్త :ప్రభుత్వం అంగన్వాడీల పట్ల సుప్రీంకోర్టు తీర్పును కూడా పట్టించుకోకుండా అహంకారపూరితంగా వ్యవహరిస్తుందని పాలకొల్లు ప్రాజెక్టు లీడర్ పీతల రాజమణి అన్నారు. గురువారం అంగన్వాడి సమ్మెలో భాగంగా తాసిల్దార్ కార్యాలయం సమీపంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీతల రాజమణి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నమ్మి ఓట్లు వేస్తే అధికారంలోకి వచ్చాక మాట తప్పరని విమర్శించారు.ఈ కార్యక్రమంలో యు. ఉమాదేవి,ఆర్. కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నిమ్మల ఆధ్వర్యంలో నేడు క్రిస్మస్ వేడుకలు

పాలకొల్లు (పోడూరు ), డిసెంబర్ 28, ప్రభాత వార్త : పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ప్రతి ఏటా జరిపే క్రిస్మస్ పండగ వేడుకలను ఈనెల 29వ తేదీ శుక్రవారం నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేశారు. ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద సాయంత్రం ఐదు గంటలనుంచి ప్రారంభమవుతాయి.ప్రముఖ ప్రసంగికులచే ఏసుక్రీస్తు బోధన, ప్రసంగాలు, వివిధ సంస్కృతిక కార్యక్రమాలు వంటివి జరుగుతాయి. క్రీస్తు బోధనలు విని క్రీస్తు ఆరాధనలో తరించాలని క్రైస్తవ సోదరీ సోదరులు , అందరూ పాల్గొనాలని ఎమ్మెల్యే రామానాయుడు కోరారు.

## వినియోగదారుల హక్కులపై అవగాహన సదస్సు

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం సీఎస్టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం వినియోగదారుల హక్కులపై అవగాహన సదస్సు ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసాద్బాబు అధ్యక్షతన జరిగింది. వినియోగదారుల హక్కులపై మండల వినియోగదారుల కౌన్సిల్ అధ్యక్షుడు కుకునూరి రామచంద్రరావు, ఉపాధ్యక్షులు ఆర్.భాస్కరరావు, కళాశాల వైస్ప్రిన్సిపల్ బి.శ్రీనివాసరావు తదితరులు ప్రసంగించారు.

## కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలో మున్సిపల్ కార్యాలయం వద్ద చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి మూడో రోజుకు చేరుకుంది. మున్సిపల్ కార్మికులకు 2019 ఎన్నికలకు ముందు సీఎం జగన్మోహన్రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ సమ్మె నిర్వహిస్తున్నారు. కార్మికులు చెవిలో పువ్వు పెట్టుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. పట్టణాధ్యక్షుడు బర్రే బాలరాజు, కార్యదర్శి గొన్నూరి లక్ష్మణరావు, కోశాధికారి వేల్పుల రాజు నాయకత్వం వహించారు. దీక్షా శిబిరాన్ని సీపీఎం నాయకులు రవి, జీవరత్నం సందర్శించి, సంఘీభావం తెలిపారు.

# శివకామసుందరి నటరాజ స్వామివార్ల నగరోత్సవం ఆర్ద్రోత్సవాలు పరిపూర్ణం



పూర్ణాహుతి నిర్వహిస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ శివకామసుందరి నటరాజస్వామివార్ల ఉత్సవాలు గురువారం ఉదయం నిర్వహించిన పూర్ణాహుతితో పరిపూర్ణం అయ్యాయి. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లకు గురువారం పలు వైదిక కార్యక్రమాలతో పూజలందించిన అర్చకస్వాములు సాయంసంధ్యాకాలంలో కమనీయంగా నగరోత్సవాన్ని నిర్వహించారు. శ్రీ స్వామి అమ్మవార్లకు అడుగడుగునా భక్తులు పూలు, పండ్లు, టెంకాయలతో ఎదురేగి హారతులతో స్వాగతం పలికి మొక్కుకున్నారు.

- పూజాసామాగ్రి విరాళం:

దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ క్షేత్రపాలక అభయాంజనేయస్వామి వారికి బంగారు కవచం, మకర తోరణం, శ్రీ అపరాజితా దేవి అమ్మవారికి వెండి కవచం మరియు ఇతర పూజా సామాగ్రిని తూర్పుగోదావరి జిల్లాకు చెందిన పెరవలి మండలం కండవల్లి గ్రామస్థులు భూపతిరాజు వరాహ వెంకట సూర్యనారాయణరాజు, హైమవతి సూర్యకుమారిలు గురువారం విరాళంగా అందజేశారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. అలాగే వారందంచిన పూజాసామాగ్రికి అర్చక పండితులు పూజలు నిర్వహించి శ్రీ స్వామి, అమ్మవార్లకు అలంకరించారు.

- దుర్గమ్మ సేవలో ఏపి స్పెషల్ ఛీఫ్ సెక్రటరి:

రాష్ట్ర స్పెషల్ ఛీఫ్ సెక్రటరి ప్రశాంత్‌భూషణ్ గురువారం దుర్గమ్మను దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు, తదుపరి దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# వైనాట్ 175 సాధనలో భాగంగా అభ్యర్థుల మార్పు

## - పెనుకొండ నుంచి పోటీ చేయబోతున్నా: మంత్రి ఉషాశ్రీ చరణ్



**అనంతపురం సిటీ, డిసెంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో** రానున్న ఎన్నికలలోల వై నాట్ 175 సీట్ల సాధనలో భాగంగానే అభ్యర్థుల మార్పులు చేర్పులు జరుగుతున్నాయని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో తాను పెనుకొండ నియోజకవర్గం నుంచి పార్టీ అధిష్టానుసారం పోటీ చేయబోతున్నట్లు ఆమె స్పష్టం చేశారు. అనంతపురం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో గురువారం ఆమె విలేకర్ల సమావేశం నిర్వహిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సామాజిక న్యాయం ప్రతికులానికి జరగాలన్నదే ముఖ్యమంత్రి ఐవెస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పమన్నారు. అందులో భాగంగానే అనేకమంది అభ్యర్థుల మార్పులు చేర్పులు జరుగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి సారి నా ఎస్సీ, ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ అంటుంటారని, ప్రతి కులానికి ఒక రెప్రజంటేటివ్ చట్టసభల్లో ఉండాలన్నదే సీఎం జగన్ సంకల్పమన్నారు. రాష్ట్రంలో వై నాట్ 175 నినాదాన్ని సాకారం చేయడంలో భాగంగా ప్రజా సంక్షేమ పాలన మరోమారు తీసుకురావడానికై మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి రావాలన్న రాష్ట్రప్రజల ఆకాంక్ష మేరకు సంక్షేమం, అభివృద్ధి అన్ని నియోజకవర్గాల్లో రావాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమన్నారు. అందులో భాగంగానే కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి వాల్మీకులకు స్థానం కల్పించబోతున్నారన్నారు. పెనుకొండ ను ంచి తాను పోటీ చేస్తానని స్పష్టం చేశారు. 2014, 2019 ఎన్నికల్లో కళ్యానదుర్గం నుంచి పోటీ చేశానని తనను ఆదరించిన ఆ ప్రాంత ప్రజలకు కృతజ్ఞతతో రుణపడి ఉంటానన్నారు. క ళ్యాణదుర్గం ప్రజలు అభివృద్ధికి సహకరించాలన్నారు. అధిష్టానం చెప్పిన మాట మేరకు సంతోషంగా కొత్త బాధ్యతలను తీసుకొనబోతున్నామన్నారు. దేవుని దయ సీఎం జగన్ ఆశీస్సులు ప్రజా బలం, చట్టానిన , నేను నమ్మిన సిద్ధాంతం అన్నారు. ఎక్కడికి వెళ్లినా జగనన్న ఆశీస్సులు ఉంటాయని, ప్రజలంతా మళ్లీ జగన్ రావాలని ఆశిస్తున్నారన్నారు. తాము నిమిత్త మాత్రులని జగన్‌ని చూసే తమను ప్రజలు ఆదరిస్తారని స్పష్టం చేశారు. బిసిల రాజ్యాధికారం సిఎం జగనన్నతోనే సాధ్యమన్నారు. ఇప్పటికే బిసిలకు అనేక కార్పోరేషన్లు ఏర్పాటు చేసి వాటికి పాల్పక వర్గాలు ఏర్పాటు చేసి బిసిల పట్ల ఉన్న చిత్తశుద్ధిని చాటుకున్నారన్నారు. వంద శాతం జెండా, అజెండా సీఎం జగన్‌నిర్ణయం మేరకు ఉంటుందన్నారు. సామాజిక న్యాయాన్ని జగన్‌తోనే సాధ్యమవుతుందన్నారు. జిల్లాలోని మిగిలిన నియోజకవర్గాలకు అభ్యర్థులు ఎవరన్నది అధిష్టానం ఒకటి రెండు రోజుల్లో ప్రకటిస్తుందన్నారు.

# వైఎస్సార్సీ ప్రభుత్వంలో పేదల స్థితిగతులు మెరుగుపడ్డాయి : మంత్రి నాగార్జున

**విజయవాడ(గన్నవరం), డిసెంబర్ 28, ప్రభాతవార్త :** తమ ప్రభుత్వ పాలనలోనే పేదప్రజల స్థితిగతులు, ఆర్థిక పరిస్థితులు మెరుగు పడ్డాయని మంత్రి మెరుగ నాగార్జున తేల్చిచెప్పారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ చేపట్టిన సామాజిక సాధికార బస్సుయాత్ర గురువారం సాయంత్రం పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారధి ఆద్వర్యంలో కంకిపాడులో నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన నాగార్జున సభనుద్దేశించి మాట్లాడుతూ సామాజికసాధికార యాత్రను చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఃంచాలన్నారు. దేశంలో ఎందరో నాయకులు సామాజికసాధికారత కోసం ఉద్యమాలు చేసరని, కాని వారి కలలు ఇప్పుడు జగన్ ప్రభుత్వంలో సాకారం అవుతున్నాయని కోనియాడారు. జగన్ పాలనలో రాష్ట్రంలో బిసి,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ వర్గాలు ధైర్యంగా బతుకుతున్నారని పేర్కోన్నారు. పేదవాడి ఇంటి తలుపు తట్టి సంక్షేమపథకాలు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. పేదపిల్లలకు ఇంగ్లీషు మీడియం విద్యాభోధన అందించామన్నారు. ఆరోగ్యశ్ర పరిమితిని రూ.5లక్షల నుండి రూ.25లక్షలకు పెంచిన సంగతి గుర్తు చేసారు. రాష్ట్రవ్యాప్తంగా 31లక్షల ఇళ్ళపట్టాలు ఇస్తే అందులో 80శాతం బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకే ఇచ్చామని చెప్పారు. రాజధానిలో పేదలకు ఇళ్ళస్థలాలు ఇస్తుంటే చంద్రబాబు అడ్డుపడ్డాడని ఆరోపించారు. పేదలు అందరూ కలిసికట్టుగా ఉండి జగన్‌మోహనరెడ్డిని మరోసారి అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ రాష్ట్రమంత్రి వర్గంలో 25మంది మంత్రులు ఉంటే అందులో 17మంది బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలే ఉన్నారని చెప్పారు. వర్ల రామయ్యకు రాజ్యసభ పదవి ఇస్తానని చెప్పిన చంద్రబాబు దానిని కనకమేడల రవీంద్రకుమార్‌కు అమ్ముకున్నాడని ఆరోపించారు. జగన్ మోహన్‌రెడ్డి రాజ్యసభ పదవులు ఎక్కువ శాతం బలహీనవర్గాల వారికే ఇచ్చారని తెలిపారు. 50శాతం నామినేటెడ్ పోస్టులు బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు దక్కేలా చట్టం చేసి వారికి పదవులు దకే ్కలా చేసిన గొప్పవ్యక్తి జగన్ అని కొనియాడారు. రైతుల్నీ, డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తానని మోసం చేసిన వ్యక్తి చంద్రబాబునాయుడని ఆరోపణల వర్షం కురిపించారు. నిరుద్యోగభృతి, ఇంటికో ఉద్యోగం ఇస్తానని మోసం చేసారని మండిపడ్డారు. యంపి మోపిదేవి వెంకటరమణ మాట్లాడుతూ ఓటుబ్యాంకుకే పరిమితమైన వర్గాలను సమాజంలో తలెత్తుకు తిరేగేలా చేస్తున్న మహనీయుడు జగన్ అని ప్రశంసల వర్షం కురిపించారు. రూ.2.50లక్షల కోట్లు నేరుగా ప్రజలకు అందించిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యేలు కైలె అనీల్‌కుమార్, సామినేని ఉదయభాను, హాఫీజ్‌ఖాన్, యంపి అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్సీలు పోతుల సునీత, మర్రి రాజశేఖర్, జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక, తదితరులు ప్రసంగించారు. ముందుగా పెనమలూరులో ప్రెస్‌మీట్ నిర్వహించిన నాయకులు అనంతరం ర్యాలీగా సభకు చేరుకున్నారు. యువకులు బైక్ర్యాలీ నిర్వహించారు.

# విజయవాడలో జనవరి19న అంబేద్కర్ విగ్రహావిష్కరణ : సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో అంబేద్కర్ విగ్రహాన్ని జనవరి నెల19న ప్రారంభిస్తున్నట్లు ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు,గురువారం ఆయన ఈ విషయాన్ని వెల్లడిస్తూ విజయవాడను అంబేద్కర్ విగ్రహం విశ్వనగరంగా మారుస్తుందన్నారు.సామాజిక న్యాయానికి ప్రతిరూపంగా 125 అడుగుల ఈ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నామన్నారు.ఇందుకు రూ.404 కోట్లు వ్యయం చేసామన్నారు.ఈ విగ్రహ ఆవిష్కరణ,ప్రాధాన్యతపై సచివాలయం స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి సచివాలయం పరిధిలో కుడా సమావేశాలు ఏర్పాటు చేసి ప్రచారం చేయాలన్నారు. ప్రతి సచివాలయం నుంచి 5 మంది అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవానికి ఆహ్వానించాలన్నారు.ప్రతి మండలం కేంద్రం నుంచి ప్రత్యే క బస్సులను విగ్రహావిష్కరణకు ప్రత్యేక బస్సులు నడుపుతామన్నారు,

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురుదక్షిణామూర్తికి షోడశాభిషేకాలు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 28 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్య వేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల ప్రధాన ఆలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. ఇక్కడి క్షేత్రపాలకుడు గురుదక్షిణామూర్తియే అంటారు. ఈ నేపథ్యంలో ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. అలాగే ప్రతి గురువారం స్వామి వారికి షోడశాభిషేకాలు నిర్వహించటం నిత్య పూజలుగా ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో పునీతమౌతుంది. ఏ రోజు కా రోజు నిత్యసేవలతో స్వామి అమ్మవార్లు భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు వేలాది మంది భక్తులు తరలి వస్తుండగా పలు సేవలు భక్తులను ఆధ్యాత్మిక చింతనలో విలీనం చేస్తున్నాయి. శ్రీకాళహస్తీశ్వరాలయంలో కంచుగడప నుంచి ప్రవేశిస్తూనే మొట్టమొదట దర్శనమిచ్చేది. గురుదక్షిణామూర్తి. ఇక్కడ దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు. ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. తమిళనాడునుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయదారులుగా కూడా ఉన్నారు.

# జగన్ రెడ్డికి ఓటు అడిగే నైతిక హక్కు లేదు

## - రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట (గండేపల్లి), డిసెంబర్ 28, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ్డకి ఓటు అడిగే నైతిక హక్కు లేదని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ్ట ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు. కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం ఇర్రిపాక శివాలయం వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాడుకుని వదిలేయడం జగన్‌రెడ్డి నైజం తన సొంత ప్రయోజనాల కోసం ఎవరినైనా బలిపెట్టడం అతని లక్షణం అని చెప్పేదొకటి చేసేదొకటి విశ్వసనీయత లేని వ్యక్తి జగన్ రెడ్డి అని 57 నెలల పరిపాలనా కాలంలో స్పష్టమైందని అన్నారు. తన స్వార్థం , అధికారం కోసం తన చెల్లిని, తల్లిని వాడుకుని వదిలేసిన వ్యక్తి అన్నారు. జైల్లో ఉన్నప్పుడు పార్టీని బతికించిన చెల్లి పాదయాత్ర తల్లి ప్రజల్లో తిరిగి తనకు అధికారం కట్టబెడితే వారిద్దరిని వాడుకుని వదిలేసిన వ్యక్తి అని ఆరోపించారు. తల్లికి చెల్లికి తీరని ద్రోహం చేశాడని అన్నారు. అదేవిధంగా అధికారంలో రాకముందు ప్రతీ సంవత్సరం నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ విడుదల చేశానని మోసం చేశారన్నారు. అక్క చెల్లెమ్మలకు మద్య నిషేదం చేస్తానని చెప్పి మద్యం ఏ ప్రభుత్వం వచ్చినా నిషేదించలేని స్థాయిలో మద్యంపై 25వేల కోట్లు 25 సంవత్సరాలకు తాకట్లు పెట్టాడని అన్నారు. రాష్ట్రంలో సంపద సృష్టించ వల్సిన వ్యక్తి రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా మార్చి రాష్ట్రంలో సంపదంతా దోచుకుంటూ తన తాడేపల్లి ప్యాలస్‌లో దాచుకుంటున్నాడని అన్నారు. ఇసుక, గనులు, మట్టి, మద్యం ద్వారా రాష్ట్రాన్ని దోచేస్తున్నాడని అన్నారు. రైతులను, బీసీలను, అంగన్వాడీ వర్కర్లను, ఆశావర్కర్లను, టీచర్లను, మోసం చేయటమే కాకుండా తను గొప్పగా చెప్పుకునే వాలంటీర్లను కూడా మోసం చేశాడని అన్నారు. ఇటువంటి వ్యక్తి రాష్ట్రాన్ని పరిపాలించే నైతిక హక్కు లేదని అందుకే రేపు రాబోయే రోజుల్లో ప్రజలందరూ తిరస్కరించి రేపు రాబోయే ఎన్నికల్లో ఒక విజినరీ నాయకుడు చంద్రబాబును పోరాటయోధుడు పవన్ కళ్యాణ్‌ను ఆశీర్వదించి టిడిపి, జనసేన సంకీర్ణ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త కొండబాబు, మండపాక అప్పన్న దొర, జ్యోతుల సత్యమూర్తి, మురా సత్తిబాబు, జ్యోతుల వీరభద్రరావు, గొట్టుముక్కల రఘురామరాజు తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ అరెస్టుకు అనుమతినివ్వాలంటూ హైకోర్టులో సిఐడి పిటిషన్‌పై విచారణ వాయిదా

**విజయవాడ,డిసెంబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ మాజీ మంత్రి నారా లోకేష్ రెడ్‌బుక్ పేరుతో బెదిరిస్తున్న అంశంపై సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం విజయవాడ ఏసీబీ కోర్టులో విచారణ జరిగింది.లోకేష్‌ను ఆయా కేసుల్లో సీఐడీ నిందితునిగా చేర్చింది. అనుచిత వ్యాఖ్యలు నేపథ్యంలో ఆయనను అరెస్ట్ చేయడానికి అనుమతించాలని సీఐడీ ఏసీబీ కోర్టును అభ్యర్థించింది.ఈ కేసులో ఏసీబీ కోర్టు తదుపరి విచారణ జనవరి 9కి వాయిదా వేసింది. నారా లోకేష్ తన పరిధి మీరి ఆయన,మాజీ సీఎం చంద్రబాబుపై నమోదు చేసిన సీఐడీని దూషిస్తున్నారని సీఐడీ అభియోగిస్తోంది.రెడ్ బుక్‌లో సీఐడీ అధికారుల పేరులు రాసామని, వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

# జొమాటోకు రూ.402 కోట్ల టాక్స్ నోటీసులు..

**ముంబై, డిసెంబరు 28:** ఇటీవలి కాలంలో అనేక స్టార్టప్ కంపెనీలకు టాక్స్ అధికారుల నుంచి నోటీసులు వస్తున్నాయి. వంద లు, వేల కోట్లలో టాక్స్ చెల్లించాలంటూ నోటీసులు రావడంపై సదరు కంపెనీలు షాక్‌కి గురవుతున్నాయి. తాజాగా ఈ క్రమంలో ఫుడ్ డెలివరీ స్టార్టప్ జొమాటో సైతం 401.70 కోట్ల రూపాయలు చెల్లించాలంటూ నోటీసులు అందాయి.





దీపేందర్ గోయల్ నడుపుతున్న స్టార్టప్ అక్టోబరు 29, 2019 నుంచి మార్చి 31, 2022 మధ్యకాలానికి పెనాల్టీ, వడ్డీలతో కలిపి ఈ మొత్తాన్ని చెల్లించాలని టాక్స్ అధికారుల నుంచి డిమాండ్ నోటీసులు రావడం సంచలనంగా మారింది. దీనిపై పన్ను అధికారులు వివరణ కోరారు. వాస్తవానికి టాక్స్ అధికారులు క్లెయిమ్ చేస్తున్న మొత్తం డెలివరీ ఛార్జీల రూపంలో వసూలు చేసినవే. దీనిపై జొమాటో బిఎస్ఇకి వివరణ పంపుతూ కంపెనీ డెలివరీ బాయ్స్ తరపున ఆ మొత్తాన్ని వసూలు చేస్తుందని, దానిని నేరుగా సదరు డెలివరీ పార్ట్నర్ పొందినట్లు కంపెనీ స్పష్టం చేసింది. ఇది కంపెనీకి వచ్చిన ఆదాయం లేదా లాభం కానందున తాము ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని జొమాటో వివరణ ఇచ్చింది. ఈ క్రమంలో డెలివరీ పార్ట్నర్ నేరుగా కస్టమర్లకు తన సేవలను అందించారని కంపెనీకి కాదని వివరించింది. ప్రస్తుతం కేవలం పన్ను అధికారులు వివరణ మాత్రమే అడిగారు. ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోలేదని కంపెనీ వెల్లడించింది. టాక్స్ అధికారుల నోటీసులకు సరైన సమాధానం తమవద్ద ఉందని, దీనివల్ల కంపెనీకి ఎలాంటి నష్టం ఉండబోదని వారు తెలిపారు. ఈ వార్తల నేపథ్యంలో ఎన్ఎస్ఇలో స్టాక్ 2.64 శాతం నష్టపోయి రూ.123.75 వద్ద కొనసాగింది.

# రేఖా ఝున్‌ఝున్‌వాలా లాభం రూ.14,428 కోట్లు..

**ముంబై, డిసెంబరు 28:** 2023లో రేఖా ఝున్‌ఝున్‌వాలా పోర్ట్ ఫోలియో అత్యద్భుతమైన రాబడులను అందించింది. వాస్తవానికి ఈ కాలంలో ఆమె మొత్తం పెట్టుబడుల నుంచి రూ.14,428 కోట్లను ఆర్జించింది. ఈ క్రమంలో ప్రధానంగా టాటా మోటార్స్, టైటాన్ కంపెనీల నుంచి అత్యధికంగా రాబడులను అందుకుంది. అలాగే లిస్టింగ్ తర్వాత కాంకర్డ్ బయోటెక్ పెట్టుబడులు కూడా బలమైన రాబడులను అందించడం అధిక లాభాలకు తోడ్పడింది. ట్రెడింల్నీలో అందుబాటులో ఉన్న డేటా ప్రకారం ఝున్‌ఝున్‌వాలా పెట్టుబడుల విలువ చివరిగా రూ.48,108.40 కోట్లుగా ఉన్నట్లు వెల్లడైంది. ఇది 2022 చివరి నాటి విలువ రూ.33,518 కోట్ల కంటే 43.53శాతం అధికంగా చెప్పుకోవచ్చు. టైటాన్ కంపెనీలో సెప్టెంబర్ 30 నాటికి 5.37 శాతం వాటాను కలిగి ఉండగా, దాని విలువ రూ.17,731.90 కోట్లుగా నిలిచింది. ఇక టాటా మోటార్స్ షేర్లు 88.96శాతం పెరుగుదల కారణంగా మంచి రాబడిని ఆమె అందుకున్నారు. ఆగస్టు 18న జాబితా అయిన కాంకర్డ్ బయోటెక్ కంపెనీలో 2004 నుంచే ఝున్‌ఝున్‌వాలా ఫ్యామిలీకి పెట్టుబడులు ఉన్నాయి. లిస్టింగ్ గెయిన్స్ అధికంగా పొందారు. ఇదే క్రమంలో వారు మెట్రో బ్రాండ్స్, క్రిసిల్, కెనరా బ్యాంకు, ఫోర్టిస్ హాస్పిటల్స్, ఎన్సీసి, ఇండియన్ హోటల్స్ కంపెనీల్లోని పెట్టుబడులు కూడా 40-85 శాతం మధ్య రాబడులను అందించాయి. అయితే ఈ క్రమంలో కేవలం స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ మాత్రమే 8.74శాతం నెగెటివ్ రాబడిని అందించింది.



# లాభాల్లో సెన్సెక్స్, నిఫ్టీ



**ముంబై, డిసెంబరు 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. అలాగే సరికొత్త జీవన కాల గరిష్టాలను అధిరోహించాయి. ఉదయమే ఉత్సాహంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు రోజంతా అదే ధోరణిని కొనసాగించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు మన సూచీలకు దన్నుగా నిలిచాయి. మరోవైపు వచ్చే యేడాది వడీనడరేట్ల కోత ఉంటుందనే సంకేతాలు సూచీల ర్యాలీకి దోహదం చేస్తున్నాయి. చివరికి సెన్సెక్స్ 371పాయింట్లు పెరిగి 72,410 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 123.95 పాయింట్లు పెరిగి 21,778.70 పాయింట్ల వద్ద నిలిచింది. డాలర్‌తో మారకంలో రూపాయి విలువ రూ.83.17 వద్ద నిలిచింది. మహీంద్రాఅండ్‌మహీంద్రా, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, నెస్లే ఇండియా, టాటా మోటార్స్, ఐటిసి, భారతీ ఎయిర్‌టెల్, హిందుస్థాన్ యూనిలీవర్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, రిలయన్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎల్అండ్‌టి, విప్రో, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఏసియన్ పెయింట్స్, టిసిఎస్, ఇన్ఫోసిస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. బూబీ అండ్ మదర్ కేర్ ఉత్పత్తుల కంపెనీ ఫస్ట్‌క్రై మాతృసంస్థ బ్రెయిన్‌బీస్ సొల్యూషన్స్ లిమిటెడ్ ఐపిఒకి సన్నాహాలు చేసుకుంటోంది.

# ఫాక్స్‌కాన్ మరో రూ.460 కోట్లు పెట్టుబడులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** తైవాన్‌కు చెందిన ఎలక్ట్రానిక్స్ తయారీ దిగ్గజం ఫాక్స్‌కాన్ భారత్‌లో మరో రూ.461 కోట్లు పెట్టుబడిగా పెట్టింది. బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న 'ఫాక్స్‌కాన్ ప్రెసిషన్ ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్'లో ఈ పెట్టుబడులు చొప్పించినట్లు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో కంపెనీ తెలిపింది. సింగపూర్‌లోని అనుబంధ సంస్థ 'ఫాక్స్‌కాన్ సింగపూర్ ప్రైవేట్ లిమిటెడ్' ద్వారా ఈ పెట్టుబడులు పెట్టినట్లు పేర్కొంది. ఒక్కో షేరుకు రూ.10 చొప్పున 46,08,76,736 షేర్లను సింగపూర్ ఫాక్స్‌కాన్ కొనుగోలు చేసినట్లు కంపెనీ తెలిపింది. ఫాక్స్‌కాన్ ప్రెసిషన్‌ను ఆరు నెలల క్రితం ఏర్పాటు చేసిన విషయం విదితమే. మరోవైపు దేవనహళ్లిలోని 'ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్'లో రూ.8,800 కోట్లతో అనుబంధ సంస్థను ఏర్పాటు చేస్తామని ఫాక్స్‌కాన్ గత జులై ప్రకటించింది. అందుకోసం 300 ఎకరాల స్థలాన్ని కూడా కొనుగోలు చేసింది. తొలిదశలో ఇక్కడ దాదాపు 50వేల మందికి ఉపాధి లభిస్తుందని అంచనా.





# అక్రమ ఫారెక్స్ ట్రేడింగ్‌పై ఆర్‌బిఐ సీరియస్..

**న్యూఢిల్లీ, డిసెంబర్ 28:** దేశంలోని చట్టవిరుద్ధమైన ఫారెక్స్ ట్రేడింగ్ నిరోధించేందుకు రిజర్వ్ బ్యాంకు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో అనేక సంస్థల జాబితాను విడుదల చేసింది. ఈ అక్రమ ఫారెక్స్ ట్రేడింగ్ కార్యక్రమాలకు బ్యాంకింగ్ ఛానెళ్లను దుర్వినియోగంకాకుండా ఉండేలా కఠినమైన చర్యల కోసం రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ప్రభుత్వం, బ్యాంకులతో చర్చలు జరుపుతోంది. దీనిపై సలహాలు సూచనలు కోరుతూ గత నెలలో లేఖ రాసింది. ప్రజలకు వీటిపై అవగాహనకల్పించాలని వారిని కోరింది. ఈ యేడాది ప్రారంభంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇద్దరు వ్యాపారులను అక్రమ కార్యకలాపాలకు సంబంధించి అరెస్టు చేసింది. అలాగే ఇప్పటి వర కు 75 సంస్థల జాబితాను అలర్ట్ జాబితాలో చేర్చింది. కోల్‌కతాకు చెందిన నిందితులు 180 బ్యాంకు ఖాతాలను నియంత్రించి, నిర్వహించారని దర్యాప్తులో వెల్లడైంది. ఈ క్రమంలో రూ.120 కోట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. యాప్‌లతో సహా అనధికారిక ప్లాట్ ఫారమ్‌లలో ఫారెక్స్ లావాదేవీలు చేసే ఖాతాదారులపై బ్యాంకుల ద్వారా చాలా ఎక్కువ పరిశీలన ఉంటుందని ఒక అధికారి వెల్లడించారు. ఈ క్రమంలో ఫారెక్స్ లావాదేవీలు చేపట్టేందుకు అధికారం లేని ఫారమ్‌లు, వెబ్‌సైట్‌లను కలిగి ఉన్న 75 సంస్థల జాబితాను రిజర్వ్ బ్యాంకు వెల్లడించింది. సెంట్రల్ బ్యాంకు ఫారిన్ ఎక్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్-1999 ప్రకారం ఫారెక్స్‌లో డీల్ చేయడానికి అధికారం లేని 34 ఎంటిటిల ప్రారంభ జాబితాను విడుదల చేసింది.



# ఫండ్స్ నామినీ పేరు నమోదుకు గడువు పెంపు..

**ముంబై, డిసెంబరు 28:** మ్యూచువల్ ఫండ్ ఖాతా నామినీల కోసం సెబి డిసెంబరు 31 వరకు గడువు ఉంచింది. ఇప్పుడు నామినీ పేరు నమోదుకోసం 30 జూన్ 2024 వరకు సమయం ఇచ్చింది. మ్యూచువల్ ఫండ్ ఖాతాదారులు తమ ఖాతాకు నామినీ పేరును నిర్ధారించుకోవాలి. నామినీని చేర్చకూడదనుకుంటే, నామినీ లేదని డిక్లరేషన్ దాఖలు చేయాలి. లేదంటే ఫండ్ ఫోలియోలు స్తంభింపచేయబడతాయి. మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిదారులు ఆకస్మిక అకాల మరణం సంభవించినప్పుడు వారి ఆస్తులను సరైన వారసులకు బదిలీ చేయడం సులభం చేయడానికి నామినీ పేరును నమోదు చేయడం ముఖ్యం. ఇంకా చాలా మంది ఖాతాదారులు నామినీ పేరు పెట్టనందున గడువు పొడిగించబడి ఉండవచ్చు. మార్కెట్ పార్టిసిపెంట్ల ఫీడ్‌బ్యాక్ ఆధారంగా డీమ్యాట్ ఖాతాలు, మ్యూచువల్ ఫండ్ ఫోలియోల కోసం నామినేషన్ ఆప్షన్‌ను సమర్పించడానికి చివరి తేదీ జూన్ 30, 2024 వరకు పొడిగించిందని సెబి ఒక ప్రకటనలో తెలిపింది. డీమ్యాట్ ఖాతా, మ్యూచువల్ ఫండ్ ఖాతాలు నామినీచే నామినేట్ చేయబడాలి. లేదా నామినేషన్ వేయకూడదు. లేకుండా అటువంటి ఖాతాలు, ఫోలియోలు స్తంభింపజేయబడతాయి. మీరు దాని నుంచి డబ్బు తీసుకోలేకపోవచ్చు.





# వాణిజ్యం

## ఆజాద్ ఇంజినీరింగ్ లిస్టింగ్ అదుర్స్..

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** ఆజాద్ ఇంజినీరింగ్ లిమిటెడ్ షేర్లు గురువారం స్టాక్ ఎక్ఛేంజీల్లో లిస్టయ్యాయి. ఇష్యూ ధర రూ.524తో పోలిస్తే బిఎస్ఇలో 35.49 శాతం ప్రీమియంతో రూ.710 వద్ద ట్రేడింగ్ ప్రారంభించింది. కంపెనీ మార్కెట్ విలువ రూ.4,219.19 కోట్లుగా నమోదైంది. ఐపిఒలో షేర్లు అలాట్ అయినవారు కనీసం 28 షేర్లకు రూ.14,672 పెట్టుబడిగా పెట్టారు. వారికి లిస్టింగ్‌లో ఒక్కో లాట్‌పై రూ.5,488 లాభం వచ్చింది. గత శుక్రవారం ముగిసిన ఆజాద్ ఇంజినీరింగ్ ఐపిఒకు 80.60 రెట్ల స్పందన లభించిన విషయం విదితమే. రూ.240 కోట్లు విలువ చేసే తాజా షేర్లతో





పాటు రూ.500 కోట్లు విలువ చేసే షేర్లను 'ఆఫర్ ఫర్ సేల్' కింద విక్రయించారు. ఐపిఒలో ధరల శ్రేణిని రూ.499-524గా నిర్ణయించారు. సమీకరించిన నిధులను మూలధన వ్యయం, రుణ చెల్లింపులు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నట్లు కంపెనీ తెలిపింది. ఏరోస్పేస్, రక్షణ, ఇంధన, చమురు పరిశ్రమలకు చెందిన కంపెనీలకు ఆజాద్ ఇంజినీరింగ్ తమ ఉత్పత్తులను సరఫరా చేస్తుంటుంది. జనరల్ ఎలక్ట్రిక్, హనీవెల్ ఇంటర్నేషనల్, మిట్సుబిషీ హెవీ ఇండస్ట్రీస్, సీమెన్స్ ఎనర్జీ, ఈటన్ ఏరోస్పేస్, ఎంఏఎన్ ఎనర్జీ సొల్యూషన్స్ వంటి ప్రముఖ కంపెనీలు ఆజాద్ ఇంజినీరింగ్‌కు కస్టమర్లుగా ఉన్నాయి. ఆజాద్ ఇంజినీరింగ్‌లో సచిన్ టెండూల్కర్, సైనా నెహ్వాల్, వివిఎస్ లక్ష్మణ్, పివి సింధు, నిఖత్ జరీన్ వంటి ప్రముఖ క్రీడాకారులకు వాటాలున్నాయి. లిస్టింగ్ తర్వాత టెండూల్కర్ పెట్టుబడి విలువ దాదాపు ఏడు రెట్లు పెరిగింది. ఈ యేడాది మార్చిలో ఆయన ఒక్కో షేరును రూ.2 ముఖ విలువ కలిగిన ఐదు షేర్లుగా విభజించింది. అలాగే ఒక్కో షేరుకు మరో ఐదు షేర్లను బోనస్‌గా జారీచేసింది. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకుంటే టెండూల్కర్ షేర్లు 4.5లక్షలకుచేరాయి. ఫలితంగాఒక్కో షేరు సగటు కొనుగోలు ధర రూ.110గా ఉంది.




**VIJAYAWADA:** MITHRA AUTO AGENCY: 8886063544 | VARUN MOTORS: 9885701729 | **ENIKEPADU:** VARUN MOTORS: 9885104222 | **KANURU:** SANTOSH AUTO: 7799787944 | **ELURU:** NOVELTY REDDY & REDDY MOTORS: 9533290285 | **BHIMAVARAM:** NOVELTY REDDY & REDDY MOTORS: 9948828555 | **GUNTUR:** JAYALAKSHMI AUTOMOTIVES: 7396669031 | **NELLORE:** VISHNU CARS: 7995088876 | BHARGAVI AUTOMOBILES: 9848357778 | **ONGOLE:** JAYALAKSHMI AUTOMOTIVES: 9949033433 | **ANDHRA PRABHA COLONY:** MITHRA AUTO AGENCY: 7337540033.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522. RNI No. APTEL/2004/13724 Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act.